ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

**బుధవారము, ఫిబ్రవరి 24, 2010**

**13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- II నంబరు --1**

**శక సంవత్సరము – 1931, ఫాల్గుణం – 5**

**WEDNESDAY, THE 24th FEBRUARY, 2010**

13 L.A. IV SESSION, VOL—II No. - 1

**5- Phalgun**, 1931 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**

**(4వ సమావేశము : 7వరోజు)**

**బుధవారము, ఫిబ్రవరి 24, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

# విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** జీరో అవర్

**4.** అర్జీల సమర్పణ

**5.** సభా కార్యక్రమము

జీరో అవర్ కొనసాగింపు గురించి

**6.** సభా సమక్షములో ఉంచిన పత్రములు

**7.** ప్రభుత్వ బిల్లు

**2010,** జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన, పరిశోధనల అకాడమీ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)

**8.** ప్రకటన

డిమాండ్లకు సంబంధించిన కట్‌మోషన్ల స్వీకరణ గురించి

**9.** జీరో అవర్ (కొనసాగింపు)

చీరాల నియోజకవర్గంలో జరిగిన ఇసుక అక్రమ రవాణా గురించి

**10.** సభా కార్యక్రమము

ముస్లిం మైనారిటీలకు ప్రతిపాదించిన **4%** రిజర్వేషన్‌పై లఘుచర్చ సందర్భంలో అడ్వకేటు జనరల్ హాజరు గురించి

**11.** సభా కార్యక్రమము

ఇసుక అక్రమరవాణాపై జీరో అవర్ ప్రస్తావన కొనసాగింపు గురించి


**&&&&&&&&&**

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: (1) Adjournment Motion given notice of by Sri M.Nasimhulu Garu and others regarding hardships of S.C.,S.T.,and B.C. students due to lack of facilities in welfare hostels and non release of scholarship and fees reimbursement amounts is disallowed.

2) Adjournment Motion given notice of by Sri K.Kannababu Garu and others regarding the delay in payment of scholarships and reimbursement of fees to S.C., S.T. and B.C. students is disallowed.

3) Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the alleged instructions issued not to open new bank accounts for various welfare schemes announced by the Central and State Governments is disallowed.

4) Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding providing full fledged rehabilitation programmes to the flood victims in Mahabubnagar, Kurnool, Guntur and Krishna districts is disallowed.

5) Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the delay in payment of scholarships and reimbursement of fees to the S.C., S.T., B.C., and minority students and collection of money by the private managements from the students studying professional courses is disallowed.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు)ః సార్.. సార్.. అది చాలా ఇంపార్టెంట్ సార్..

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు(పాలకుర్తి) ః సార్ అది ఇంపార్టెంట్ సార్..

శ్రీ కె.యి.ప్రభాకర్ (పత్తికొండ)ః సార్ ఇది ఇంపార్టెంట్ అంశం సార్..

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ (పిఠాపురం) ః స్కాలర్‌షిప్పులు, ఫీజు రియంబర్స్‌మెంట్లు ఇవ్వాలి సార్..

MR. SPEAKER : ఇప్పుడు బడ్జెట్ సెషన్ జరుగుతోందండీ. You have got ample opportunity to take up the subject.

శ్రీ కె.యి.ప్రభాకర్ ః సార్.. సార్..

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి)ః సార్.. ఈ ప్రభుత్వం...

మిస్టర్ స్పీకర్ ః ఈరోజు బడ్జెట్ డిస్కషన్ను తెలుగు దేశం ఇనీషియేట్ చేస్తుంది. I think one and half hours or two hours ఉంటుంది. టు హవర్స్ కూడా మీరు అదే సబ్జెక్ట్ మీద మాట్లాడండి, మాకేమి అభ్యంతరం లేదు. బడ్జెట్ డిస్కషన్‌లో మీరు ఏవైనా మాట్లాడొచ్చు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః లక్షలాది మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకపోతే, కాలేజీల నుండి ఇంటికి పంపిస్తున్నారు సార్.

MR.SPEAKER: Come in some other form, we will admit చాలా ముఖ్యమైన అంశమే కాని, ఒక ప్రొసీజర్ ప్రకారం మనం సభను నడుపుతున్నాం.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః అధ్యక్షా, ఎగ్జామ్స్ దగ్గరకు వచ్చాయి, లక్షలాది మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకపోతే, విద్యార్థులను ఇంటికి పంపిస్తున్నారు. 25 లక్షల మంది విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ విద్యార్థుల ఫీజ్ రియంబర్స్‌మెంట్ చేస్తామని చెప్పారు. ఇప్పటివరకూ ఒక్క పైసా కూడా రియంబర్స్‌మెంట్ చేయలేదు. ఇది ఎంతవరకు న్యాయం సార్.. దయచేసి ఫీజులు రియంబర్స్‌మెంట్ చేయాలి. స్కాలర్‌షిప్పులు ఇప్పటివరకు రిలీజ్ చేయలేదు. దయచేసి ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. కాంట్రాక్టర్లకు అడ్వాన్సులు ఇవ్వడానికి డబ్బులున్నాయి, కాని పేద పిల్లలకు డబ్బులిచ్చే విషయంలో కేవలం మాటలు చెప్పే ప్రభుత్వంగా ఉన్నదీప్రభుత్వం. ఫీజు రియంబర్స్‌మెంట్స్‌రాక, ఇవ్వాళ, విద్యార్థులు కాలేజీ బంద్ చేసి ఇంటికిపోయే పరిస్థితి వస్తోంది. దయచేసి ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి, ఫీజు రియంబర్స్‌మెంట్‌గాని, స్కాలర్‌షిప్పులుగాని వెంటనే రిలీజ్ చేయాలి. (మైక్ లేకుండా మాట్లాడారు)

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ దానం నాగేందర్‌గారు ప్రధాన ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

(అదే సందర్భంలో ప్రధాన ప్రతిపక్షానికి చెందిన గౌరవ సభ్యులు "ఉపకార వేతనాలను చెల్లించని ప్రభుత్వం" " సంక్షేమ హాస్టళ్లలో వసతుల లేమి – సంక్షోభంలో సంక్షేమ హాస్టళ్లు" అనే ప్లకార్డులను గౌరవ సభాపతిగారికి చూపిస్తూ, "ఉపకార వేతనాలు.... ఇవ్వాలి... ఉపకార వేతనాలు..... ఇవ్వాలి.. అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః సార్.. ముఖ్యమంత్రిగారు స్పందించాలి.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యురాలు శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్, శ్రీ జి.కిషన్‌రెడ్డి మరియు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గార్లు "విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం.. నశించాలి.. విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం.. నశించాలి.. అంటూ నినాదాలు చేయసాగారు)

(అదే సందర్భంలో ప్రధాన ప్రతిపక్షానికి చెందిన గౌరవ సభ్యులు "హాస్టల్ విద్యార్థుల ఉపకార వేతనాలను వెంటనే... చెల్లించాలి.. హాస్టల్ విద్యార్థుల ఉపకార వేతనాలను వెంటనే... చెల్లించాలి.. అంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్ టేక్ యువర్ సీట్.. మనం బడ్జెట్ సెషన్లో ఉన్నాం.

(అంతరాయం)

ఒక నిమిషం, ఉండండీ, listen to me. ఫస్ట్ మీరు adjournment motion rules చదువుకొని వచ్చి నినాదాలు చేస్తే, నాకు చాలా సంతోషంగా ఉంటుంది. You are a 5th time MLA or 6th time MLA, ఇక్కడికి వచ్చి అసెంబ్లీ ప్రొసీడింగ్స్ జరగకూడదని మీరు నినాదాలు చేస్తూ వుంటే నేనేమి చేయలేను. You are wasting valuable time. In the budget, first demand is welfare demand.

(అంతరాయం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : సార్.. లక్షలాది మంది విద్యార్థులు చదువు మానుకునే పరిస్థితి ఉంది సార్..

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : మాకు ఒక్క నిమిషం మాట్లాడటానికి అవకాశమివ్వండి సార్.. ము ఖ్యమంత్రిగారిని మాట్లాడేటట్లు చేస్తాం.

మిస్టర్ స్పీకర్ : బడ్జెట్లో చర్చ చేసుకోండి.. ఫస్ట్ డిమాండ్ ఈజ్ వెల్ఫేర్ డిమాండ్.. బడ్జెట్‌లో మీకు ample opportunity ఉంది.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ : అధ్యక్షా, రెండు సంవత్సరాల నుండి ఫీజులు బకాయిలున్నాయి.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. ప్లీజ్ టేక్ యువర్ సీట్..

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : లక్షాపదివేలు కట్టాలి సార్ వాళ్లు. ఈ ప్రభుత్వం కేవలం రూ.40 వేలు మాత్రమే ఇస్తామని చెబుతున్నారు. మిగతా రూ.70 వేలు ఎవరివ్వాలి? లక్షాపది వేలు అవుతుంది, కేవలం రూ.40 వేలు ఈ ప్రభుత్వం ఇస్తుంది. (మైక్ లేకుండా మాట్లాడారు)

(అంతరాయం)

MR.SPEAKER: Yes.... Chief Whip garu..

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర) : అధ్యక్షా, విద్యార్థులు, విద్యార్థుల సమస్యలు, సాంఘీక సంక్షేమం గురించి తప్పనిసరిగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, మా గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన అభిమానం ఉంది. అందులో ఏవిధమైన సందేహం అవసరం లేదు.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు వారి సీట్లను విడచి ముందుకు వచ్చి నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

నర్సింహులు గారు.. దయచేసి ఒక్క నిమిషం.. తప్పనిసరిగా మా ప్రభుత్వానికి ప్రత్యేకమైన శ్రద్ధ ఉంది. దాని మీద చర్చిద్దాం.. దాంట్లో ఎటువంటి సందేహం అవసరం లేదు. కాకపోతే ఒక్క విషయం నేను సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ప్రతి రోజు కూడా ఈ క్వశ్చన్ అవర్‌ని ప్రక్కన పెట్టి, adjournment motions

తీసుకొని వచ్చి, సభా సమయాన్ని వృధాచేసుకుంటూ ముందుకు పోతున్నాం, ఈ అంశాన్ని వ్యతిరేకించే ఉద్దేశం మాకు లేదు. Please see page 500 of Practice and Procedure of Parliament by Kaul and Shakdar--..

"Adjournment Motions are not normally allowed during budget discussions or during the discussion on the Motion of Thanks on President's Address as Members have sufficient opportunity to focus the attention of the House to any matter during that discussion."

Similarly a matter which can be raised under any other procedural device like Calling Attention Notices, Questions, Short Notice Questions, Half-an-Hour discussion, Short Discussion cannot be raised through an Adjournment Motion.

ఉ.9.10

ఇంత స్పష్టంగా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ గురించి, సభా సంప్రదాయాలకు సంబంధించిన నియమాలు మనకు ఉన్నప్పటికి కూడా వారు కేవలం ప్రచారం గురించి ఈ సమస్యలు లేవనెత్తుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆనాడు విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల గురించి గాని, సాంఘిక సంక్షేమం గురించి గాని ఏ ఒక్క రోజు పట్టించుకున్న పాపాన పోలేదు. ఏదైనా చేశామంటే అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే చేసింది. దీనిపై తప్పనిసరిగా చర్చిద్దాం. దయచేసి టి.డి.పి సభ్యులు కూర్చోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: నా రిక్వెస్ట్ ఏమిటంటే మీరు అడిగే విద్యార్థుల స్కాలర్‌షిప్పులకు సంబంధించిన అంశం చాలా ముఖ్యమైనది. దాంట్లో ఎటువంటి అనుమానం గాని బిన్నాభిప్రాయాలు గాని ఎవ్వరికి కూడా లేవు. మనం ప్రొసీజర్ ప్రకారం హౌస్ నడుపుకోవలసి వుంటుంది. ఈ అంశం గురించి మీరు ఇంకొక విధంగా అంటే ఏ విధంగా తీసుకొస్తారో చెప్పండి I will surely admit this and take it up. కాని ఇప్పుడు క్వశ్చన్ అవర్ జరగాల్సిన అవసరం ఖచ్చితంగా వుంది. క్వశ్చన్ అవర్ పూర్తి చేయకుండా మిగతా అంశాలకు పోవడం మంచిది కాదు. It is a very important issue. You come in some other form, we will surely admit it. నాకు తెలిసి బడ్జెట్‌లో ఫస్ట్ ఇనిషియేషన్ మీరే. I think you are going to get 1 1/2 hours or two hours for Telugu Desam on budget initiation. సోషల్ వెల్ఫేర్ అతి ముఖ్యమైనది కనుక 1 1/2 హవర్స్ దాని గురించే మాట్లాడండి, I don't mind.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: I have rejected the adjournment motions. For helping to run the House I have rejected the adjournment motions. I know it is a very important issue. Now, Narsimhulu Garu.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని దయచేసి ఆలోచన చేయమనండి. ఇందులో రాజకీయాలు అక్కర్లేదు, ఇదేదో పార్టీకి సంబంధించిన విషయం కాదు. SC,ST,BC,OC లకు సంబంధించిన విద్యార్థుల స్కాలర్‌షిప్స్ మరియు ఫీజుల గురించి మాత్రమే. ఏ హాస్టల్‌లో కూడా ....................

మిస్టర్ స్పీకర్: లేదండి. ఏవిధంగా తీసుకొద్దామన్నది మీరు సలహా ఇవ్వండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః అధ్యక్షా, ఫీజు రీయింబర్స్‌మెంటులో ఒక విద్యార్థి రూ.1 లక్ష 10 వేలు కట్టాలి. అందులో గవర్నమెంటు కేవలం రూ.40 వేలు మాత్రమే చెల్లిస్తానంటే మిగతా రూ.70 వేలు SC,ST,BC.OBC విద్యార్థులు కట్టుకోలేని పరిస్థితి వున్నది..........

MR.SPEAKER: You give me notice under rule 344, I will admit it. Narsimhulu Garu, it is fine. Thank you.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః అధ్యక్షా, దయచేసి ముఖ్యమంత్రి గారిని స్పందించమని చెప్పండి.

MR.SPEAKER: Narsimhulu Garu give me notice under rule 344 or some other rule, I will admit it. I will give you permission under 344. Now, C.M Garu.

డా. కె. రోశయ్య(ముఖ్యమంత్రి)ః అధ్యక్షా, సమస్యను ఏ ఒక్కరు కూడా తేలిగ్గా చూడటం గాని కొట్టిపేయడం గాని లేదు. ప్రభుత్వం కూడా ఈ సమస్యపైన సరైన శ్రద్ధతోనే వ్యవహరిస్తోంది. During the debate మీరు మాట్లాడండి. నాకు కూడా చాలా వివరంగా ఈ సమస్య గురించి మాట్లాడటానికి అవకాశం వస్తుంది. ఎందుకంటే, ఇదివరలో ఏ క్యాటగిరీకి ఎంత ఇచ్చేవారు అన్నది కూడా తెలుస్తుంది.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః అప్పటిదాకా వాళ్లకు భోజనం అవసరం లేదా సార్?

డా. కె. రోశయ్యః నువ్వు భోజనం చేసి వచ్చావు కదా. నువ్వు శుభ్రంగా భోజనం చేసి వచ్చావు కదా? ఇవి ఏం మాటలండి. నీకు నిజంగా వాళ్ల మీద జాలి ఉంటే ఏం మాటలు ఇవన్నీ? వారికి నటించాలని తప్ప సమస్యపైన చిత్తశుద్ధి *లేదు. చిత్తశుద్ధి ఉంటే* ***during the course of debate*** *వారిని మాట్లాడమనండి. నేను అన్ని వివరాలు చెప్పడానికి తయారుగా ఉన్నాను. అంతే గాని సభా సమయాన్ని, క్వశ్చన్ అవర్ కూడా జరుపకుండా అడ్డు తగలడం వారికి మాత్రమే సాగుతుంది, మిగతా వారికి ఎవ్వరికీ అవకాశం లేదు, ప్రభుత్వం నిరాదరణ చేస్తుందని వక్రమైన బుద్ధితో చిత్రీకరించేదానికి ప్రయత్నం చేయడం* సముచితం కాదు. తమరు రూలింగు ఇచ్చారు, dis-allow చేస్తున్నానని. అన్న తర్వాత, మీ రూలింగ్‌ను శిరసా వహించి కూర్చోవాలి. కూర్చోకపోగా ఉపన్యాసం చెబుతున్నారు. పైగా మీరు మాట్లాడుతుంటే అన్నం తినక్కర్లేదా అంటున్నారు, అన్నం తినవద్దని ఎవరొద్దంటారు. మీరు ప్రొద్దున్నే బ్రేక్‌ఫాస్ట్ కూడా చేసి వచ్చారు కదా. తినలేదంటే ఎట్లా?

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్(మైకు లేకుండా)ః ముఖ్యమంత్రిగారు ఏం మాట్లాడుతున్నారు సార్. మనం ఇప్పుడు ఏం చేశామన్నది కాదు. ముఖ్యమంత్రి గారిని విద్యార్థుల గురించి చెప్పమనండి.

MR.SPEAKER: Narsimhulu Garu please take your seat.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః ముఖ్యమంత్రిగారు నన్ను ఇలా అవమానపరుస్తారా సార్?

MR.SPEAKER: Please take your seats. Narsimhulu Garu, just listen to me. సబ్జెక్టుకు న్యాయం చేయడానికి మనం ప్రయత్నం చేద్దాం. Please take your seat.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః ముఖ్యమంత్రిగారు నన్ను ఈ విధంగా అవమానపరుస్తారా సార్?

MR.SPEAKER: Narsimhulu Garu please allow me to talk. ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్టు వాదోపవాదాలకు పోయి మనం కాంట్రవర్సీలోకి ఈ సబ్జెక్టును తేవద్దు. ఇది చాలా ఇపార్టెంటు సబ్జెక్టు. You come in some other form, I will surely allow it.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు(నగరి) (మైకు లేకుండా)ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మీరు అన్నం తిని రాలేదా అనడం మంచి పద్ధతి కాదు.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: My request is that you may come in some other form, I will admit it i.e under rule 344 or something. My request is we will go into the subject. విద్యార్థులకు సంబంధించినది important subject కనుక మనం కాంట్రవర్సీ చేసుకోకూడదు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః ముఖ్యమంత్రి గారు ఈ విధంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదు. నేను ఏమన్నానని వారు అలా అన్నారు. ముఖ్యమంత్రి గారు నన్ను ఈ విధంగా అగౌరవపరుస్తారా ?

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: Narsimhulu Garu please take your seat.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః ముఖ్యమంత్రి గారు వారి మాటను విత్‌డ్రా చేసుకోవాలి. వారికి ఏ మాత్రం SC, ST, BC విద్యార్థుల మీద గౌరవం ఉన్నా వారు ఆ మాటను వెనక్కి తీసుకోవాలి.

(టి.డి.పి సభ్యులు ముఖ్యమంత్రి గారి మాటలను వెనక్కి తీసుకోవా లని నినాదాలు చేశారు )

ఉ.9.20

( ప్రతిపక్షపార్టీ అయినటువంటి తెలుగు దేశం పార్టీ సభ్యులు సర్వశ్రీ మెత్కుపల్లి నర్సింహులు, కె.ఇ.ప్ర భాకర్, దేవినేని ఉమామహేశ్వరరావు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, గాలి ముద్దుకృష్ణమనాయుడు, రావుల చంద్ర శేఖరరెడ్డి మరియు తదితర సభ్యులు ముఖ్యమంత్రిగారి వ్యాఖ్యాలను వెనక్కుతీసుకోవాలంటూ, విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్పులను మంజూరు చేయాలంటూ వారి స్థానాల్లో నుండి నినాదాలు చేశారు).

(అంతరాయం)

డా.కె.రోశయ్య: అధ్యక్షా, అసలు సమస్యను ప్రక్కకు పెట్టి మనం వేరే వాదోపవాదాలకు దిగుతున్నాం. అధ్యక్షా, అసలు వారు ఏమన్నారంటే 'పిల్లలు అన్నం తినక్కర్లేదా' అని అంటే, నేను 'మీరు తిన్నారు కదా' అని అన్నాను. నేను అన్నది తప్పు అని భావిస్తే, మీరు తినలేదు అంటే, నేను నా వ్యాఖ్యాలను విత్ డ్రా

చేసుకుంటాను. మేము బ్రేక్ ఫాస్ట్ చేయలేదని చెప్పండి, నాకేమి అభ్యంతరం లేదు. విద్యార్థులు అన్నం తిననక్క ర్లేదా అని వాళ్లంటే ఎట్లా? విద్యార్థులు అన్నం తినాలి. వాళ్లను బాగా చూడాలనే ఉద్దేశంతోనే ఈ ప్రభుత్వం శతవి ధాల ప్రయత్నం చేస్తోంది. మీ ప్రభుత్వం కంటే అనేక రెట్లు ఉదారమైనటువంటి రీతిలో ఈ వర్గాల వారిని సము ద్ధరించేందుకు అనేక రకాలైనటువంటి కార్యక్రమాలను మా ప్రభుత్వం పెట్టడం జరిగింది. మీరు కలలో, ఇలలో కూడా ఆలోచించనటువంటి కార్యక్రమాలను మొదలుపెట్టాం. కనుక వాళ్లని అన్నం తిననక్కర్లేదా అంటే, మీరు తిన్నారా, లేదా అని నేను అంటే తప్పా? ఇంకేమైనా నేను బూతు మాట మాట్లాడానా? నిన్న మీరన్నట్టుగా, మద్యం త్రాగుతారా! అని నేనలలేదే మిమ్మల్ని. అసలు సమస్యపైన మీకు శ్రద్ధ వుంటే, చర్చలో వివరాలు చెప్పండి. నేను గవర్నమెంటు వైపు నుండి కూడా సంపూర్ణంగా, వివరంగా మీకు వివరిస్తాను. ఇది అందరికి ఏకాభిప్రాయం వున్నటువంటి సమస్య. విద్యార్థుల బంగారు భవిష్యత్తు బాగుండాలని అందరం కోరుతున్నాం. ఇందులో ఎవరికి తేడాలు లేవు. మీరు మాకంటే ముందు అధికారంలో వుండొచ్చు, మీ తరువాత మేము అధికా రంలో వుండొచ్చు. కానీ, అందరి లక్ష్యం మాత్రం, విద్యార్థుల చదువులు సాగాలి, వారికి తోడ్పాటు ఇవ్వాలి, వాళ్ల భవిష్యత్తు బాగుండాలనేదే ప్రభుత్వ ధ్యేయం. దానికి తగ్గట్టుగా నిర్మాణాత్మకంగా మీరేమైనా మాట్లాడండి, అప్రా ప్రియేట్ టైమ్‌లో ప్రభుత్వం జవాబు చెబుతుంది.

MR.SPEAKER: Please take your seat Narasimhulu garu. That's enough for the subject. You come in a different form, I will allow it. It is very important subject. ఆ సబ్జెక్టు మీద మనం కాంట్రవర్సీ లోనికి పోవద్దు. దయచేసి కూర్చొండి. We need a good discussion on that subject. దాని మీద గుడ్ డిస్కషన్ అవసరం, అది విద్యార్థులకు మేలు జరిగే విధంగా వుండాలి. Please take your seat. Let 's not go into controversies.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: అధ్యక్షా, విద్యార్థుల సమస్యలపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వమని మేము కోరితే, ముఖ్యమంత్రిగారు ఆ విధంగా మాట్లాడం ఏమి బాగోలేదు. ముఖ్యమంత్రి గారంటే నాకు అభి మానం. వారి వయస్సుకు నేను గౌరవం ఇస్తాను. ఒకవేళ వేరే వాళ్ల గురించి నేను మాట్లాడివుండవచ్చు గానీ, ముఖ్యమంత్రిగారిని గురించి నేను ఎప్పుడు తప్పుగా మాట్లాడలేదు. కాబట్టి, ఇప్పటికైనా సరే, దయచేసి ముఖ్య మంత్రి గారి వ్యాఖ్యాలను బేషరతుగా వెనక్కుతీసుకోమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్: మనం ప్రతిరోజు ముఖ్యంగా ప్రస్తావించుకోవాల్సిన అంశాలను చర్చించుకోకుండా ఈ విధంగా చర్చకురాకుండా చేసుకుంటుంటే ఎట్లా? కొంచెం ఆలోచన చేయండి. అది కరెక్టు కాదు. టైమ్ చాలా వాల్యుబుల్. రోజు పది ప్రశ్నలను మనం చర్చించుకున్నట్లైతే, పది డిపార్టుమెంట్లల్లో స్క్రూటిని అవకాడానికి అవ కాశం వుంటుంది. మీరు ఎన్నో ప్రశ్నలు అడుగవచ్చు, వాటికి మంత్రుల నుండి సమాధానం వచ్చాక మళ్లీ వాటిపై ఉప ప్రశ్నలు అడుగవచ్చు. మీరు అందరూ కూడా మంచి అవకాశాన్ని కోల్పోతున్నారు. పది డిపార్టుమెంట్లల్లో ఆ ప్రశ్నలు రివ్యూ అయ్యే అవకాశం వుంటుంది. ఆ అవకాశాన్ని మీరు కోల్పోతే ఎట్లా? కొంచెం నేను చెప్పేది ఆలోచిన చేయండి. నర్సింహులు గారు మీకు నేను మైకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. మీరు మళ్లీ కాంట్రవర్సీలోకి వెళ్లుతున్నారు. దయచేసి మీరు కూర్చొండి.

(అంతరాయం)

నర్సింహులు గారు మీరు మొదట కూర్చోండి. ఒక నిమిషం కూర్చొని, మళ్లీ నిలబడండి. కూర్చొని మొదటగా మీరు ఆవేశాన్ని కొంచెం తగ్గించుకుని, నిలబడి మాట్లాడండి. నర్సింహులు గారు ప్లీజ్ సబ్జెక్టును డైవర్ట్ గాకుండా చూడండి. ఈ సభ సజావుగా జరిగేవిధంగా, అందుకు తోడ్పాటు జరిగేలా మీరు మాట్లాడండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: సార్, నేను ఈరోజే సభకు రాలేదు. ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా సభలో వున్నాను. ఆరు పర్యాయాలు ఎమ్మె ల్యేగా, ఒక దళితుడిగా సభలో వున్నాను. గతంలో ఎప్పుడూ కూడా రోశయ్య గారిని గురించి మాట్లాడలేదు. నేను వాస్తవంగా చెబుతున్నాను. వారిని ముఖ్యమంత్రిగా, వారి వయస్సును బట్టి నేను వారికి ఎప్పుడూ ప్రత్యేకమైనటువంటి గౌరవాన్ని ఇస్తున్నాను. వారిని అగౌరవపర్చే స్థాయి కూడా నాది కాదనే భావన కల్గిన వ్యక్తిని నేనని మీకు తెలియజేస్తున్నాను. రెండవదేమిటంటే, ఇవాళ ప్రభుత్వమే ఒప్పుకున్నది. ఏమిటంటే, యస్.సి., యస్.టి., బి.సి., మరియు ఓ.సి.లకు స్కాలర్‌షిప్పులు ఇస్తామని ప్రభుత్వమే చెప్పింది. ఒకవేళ ఇవ్వకపోతే ఇంటికి పంపిస్తారనే విషయాన్నే నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను. అందుకు వారి సమాధానం, ''మీరు తినిరాలేదా'' ''నీవు తినే వచ్చినావ్ కదా'' , ''పుష్టిగా తిని వచ్చినావ్ కదా'' అని వారు అంటే, సార్, విద్యార్థులకు తిండిలేదని నేనంటే, వారు ఆ విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమో దయచేసి ఆలోచించండి.

MR.SPEAKER: Narasimhulu garu, we will leave it there. Come in some other form, we will take-up a discussion. I request you to sit-down, please. విద్యార్థులకు ఉపయోగకరంగా వుండే విధంగా మన డిస్కషన్ ఉండాలి. మీరు వేరే సందర్భంగా రండి, ఆ అంశంపై చర్చించుకుందాం. దయచేసి కూర్చోండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: నేను ఒకటే ప్రశ్నిస్తున్నాను సార్. ఏమిటంటే, ప్రభుత్వాన్ని ఎవరు క్వశ్చన్ చేసినా, సమాధానానికి భిన్నంగా, మీరు తిని రాలేదా అని సమాధానం చెబితే, అది ముఖ్యమంత్రిగారి స్థాయికి తగదనేది నా అభిప్రాయం. ఇంకొకటేమిటంటే, ఈ విధంగా యస్.సి., యస్.టి., బి.సి.,లను అవమానపరిచే పద్ధతిలో మీరు మాట్లాడం న్యాయం కాదు. దయచేసి వారు మాట్లాడిన మాటాలను విత్ డ్రా చేసుకుంటే మంచిది, లేనట్లైతే వారి విజ్ఞతకే నేను వదిలేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: శైలజనాథ్ గారు,

డా. సాకె శైలజనాథ్(శింగనమల): సార్, మీద్వారా ఆరు సారు ఎమ్మెల్యేగా వచ్చిన నర్సింహులు గారికి చెప్పాలనుకున్నాను. ఈరోజున వారు సభ్యత గురించి సంస్కారం గురించి మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

ఆయన ★★*మాట్లాడుతున్నారు. నిన్న ముఖ్యమంత్రిగారి గురించి మాట్లాడుతూ.............

(అంతరాయం)

* Expunged as ordered by the Chair

MR.SPEAKER: Leave it there. It will not go on record.

డా.సాకె శైలజనాథ్: మీరు ఆదాయం పెంచుకునేందుకు ''మద్యం త్రాగండి '' అని చెప్పేటంతటి గొప్ప వాడు సార్ ఆయన.

MR.SPEAKER: We will go on to Question Hour. Question No. 61(1558).

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పారితోషికం

ప్రశ్న నెం. 61 (1558)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగు ఉద్యోగులకు 2005లో జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం. 2501 ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల కనీస స్కేలును చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగినందువల్ల సదరు ఉద్యోగులకు వేతనాలను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**దేవాదాయ శాఖ మంత్రి (ముఖ్యమంత్రిగారి తరుపున) (శ్రీ గాదె వెంకట రెడ్డి):**

అ) అవునండి.

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: గౌరవ మంత్రి గారు అ) అవునండి, ఆ) లేదండి, ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు,

అని సమాధానం చెప్పారు. సార్, అవునండి అని సమాధానం చెప్పినటువంటి మొదటి ప్రశ్నకు సంబంధించి ఎక్కడా అమలు కావడం లేదు. లేదండి అని చెప్పినది సమాధానం చెప్పినటువంటి రెండవ ప్రశ్న సంగతి తరువాత గానీ, అవునండి అని మొదటి ప్రశ్నకు సంబంధించి చెప్పినది కూడా అమలు కావడం లేదు. జి.ఓ.ఎం.ఎస్. నెం. 2501, ప్రకారంగా కనీస జీతపు స్కేలు రూ.4,900/-లు మూడవ తరగతి ఉద్యోగులుగా కాంట్రాక్టు బేసిస్‌లో అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు ఇవ్వాలని, చట్టపరమైనటువంటి బెనిఫిట్స్, అంటే సెలవు దినాల మంజూరు, పి.ఎఫ్. తదితరమైనవన్నీ వాళ్లకు వర్తింపజేయాలని స్పష్టంగా చెప్పడం, పేర్కొనడం జరిగింది. కానీ ఎక్కడా ఆ జి.ఓ.ను అమలుపర్చడం లేదు. ఇవాళ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆనాడు ఉద్యోగస్థులకు వాగ్దానం చేయడం జరిగింది. ఏమిటంటే, 5,40,000 మంది కాంట్రాక్టు ఉద్యోగులు అవుట్ సోర్సింగ్ విధానంలో ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో, ప్రభుత్వ కార్పొరేషన్లల్లో, ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాల్లో భాగంగా ఈనాడు పనిచేస్తున్నారు. పర్మనెంట్ ఉద్యోగులు 6,00,000 మంది

వుంటే, కాంట్రాక్టు ఉద్యోగులు అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నటువంటి వారు 5,40,000 మంది వున్నారు. అంటే సగానికి సగం వున్నారు. వీళ్లంతా వెట్టిచాకిరికి గురౌతున్నారు. వీరికి కనీస వేతనాలు అమలుకావడం లేదు. చట్టపరమైన బెనిఫిట్స్ ఏవి కూడా వారికి వర్తింపు చేయకుండా, మధ్యదళారీల ప్రమేయం అందులో కూడుకుని, న్యాయంగా కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చే బెనిఫిట్స్‌నంతటిని వాళ్లే దోచేస్తున్నారు. ఉద్యోగులు సరైన జీతం లేక అనారోగ్యానికి గురౌతున్నారు. వాళ్లు గ్యారెంటీ లేనటువంటి పరిస్థితిలో ఉద్యోగాన్ని చేస్తున్నారు. ఆ పరిస్థితి మనకందరికి తెలుసు. కాబట్టి వీరికి చట్టపరంగా వున్నంతలో మీరు తీసుకొచ్చినటువంటి జి.ఓ.ను వీరికి అందరికి వర్తింపజేసి, కాంట్రాక్టు ఉద్యోగులకందరికి ప్రతి నెల మొదటి తారీఖు నాడే జీతం అందేలాగున చర్యలు తీసుకోవాలని నేను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. పైగా, జి.ఓ.ఎం.ఎస్.నెం. 214ను ఏడు మాసాల క్రింద ప్రభుత్వం తీసుకువచ్చింది. దుబారా ఖర్చులను తగ్గిస్తామనే పేరుతో ఆ జి.ఓ.ను తీసుకువచ్చారు. దుబారా ఖర్చులు అంటే, అవుట్ సోర్సింగ్‌లో, కాంట్రాక్టు పద్ధతిన పనిచేసే కార్మికులకు జీతాలివ్వడంలోనే దుబారా ఖర్చు అవుతుందా సార్. దుబారా ఖర్చులనేవి వేరే వున్నాయి.

ఉ.9.30

కాబట్టి జి.ఓఎంఎస్ నెం.214 ను రద్దు చేయాలి. శాశ్వత ఉద్యోగాలకు మూడుసార్లు జీతాలు పెంచారు. కాని, 5,40,000 మంది కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్నటువంటి కార్మికుల జీతాలు మాత్రం పెంచలేదు. కాని ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. నెలకు రూ. 3,000/- లు మరియు రూ. 2,500/- లు మూడు మాసాలు అయినా కూడా కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు ఇవ్వనట్టి పరిస్థితి వస్తుంది. ఎక్కడో కాదు మన అసెంబ్లీలో పని చేస్తున్నటువంటి వారికి కూడా రావడం లేదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య(సత్తుపల్లి)ః అధ్యక్షా, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాని, సమాన పనికి సమాన వేతనం కాకుండా పర్మినెంట్‌గా పని చేస్తున్న వారికి రూ.10,000 /-, un-skilled labour కు రూ. 4,000/- ఇస్తున్నారు. తీవ్రమైన వ్యత్యాసం వున్నది. ప్రభుత్వం నిర్ణయించిన సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయడానికి మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? Un-skilled labour కు రూ. 4,000/-, skilled labour కు రూ. 6,000/-, semi -skilled labour కు రూ. 5,000/- లు ఇస్తున్నారు. పెరుగుతున్న ధరలతో టౌన్‌లలో బ్రతికే వాళ్లకు ఈ వేతనం సరిపోవడం లేదు. కొన్ని ప్రభుత్వ డిపార్టుమెంట్లలో కూడా ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం అమలు కావడం లేదు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా, కనీస వేతనం అమలు అయ్యేందుకు మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఈ రోజు సంవత్సరానికి ఒకసారి కాంట్రాక్టర్స్ మారుతున్నారు. వీరు మారడం వల్ల అక్కడ పని చేస్తే వారికి పని భద్రత లేకుండా పోయింది. అందుకనే అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న వారిని కాంట్రాక్టర్ మారినప్పటికీ కూడా వాళ్లకు పని భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నియమ నిబంధనలు ఏమి? వాళ్లు సంవత్సరాల కొద్ది పని చేస్తున్నా కాంట్రాక్టర్ మారినప్పుడు వారికి ఇష్టం వచ్చిన వారిని పెట్టుకున్నారు, వారిని అక్కడ పనిలో వుంచడం లేదు. వాళ్లకు పని భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఎందుకంటే ప్రభుత్వోద్యోగులతో సమానంగా ఈరోజున కాంట్రాక్టు పద్ధతిన అవుట్ సోర్సింగ్‌లో

పనిచేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటో తెలియజేయాల్సిందిగా నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎస్. శైలజానాథ్‌: అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఈ రోజు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, థర్డ్ పార్టీ విధానంలో మొత్తం 5 లక్షల పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారని మిత్రులు చెప్పారు. జిల్లాలలో కూడా వేలాది మంది వున్న మాట వాస్తవం. ఇవి అన్ని కూడా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ప్రభుత్వం ఉపాధి కల్పిస్తున్నది. దీనిలో భారత రాజ్యాంగం ఇచ్చిన ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లను ప్రభుత్వం అమలు చేస్తున్నదా? నా దగ్గర వున్న సమాచారం ప్రకారం ఎక్కడ అమలు చేయడం లేదు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, థర్డ్ పార్టీ విధానంలోని ఉద్యోగాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఏదైతే డ్యూ షేర్ వుందో అది అమలు చేయాలని కోరుతున్నాను. ఈ కాంట్రాక్టర్స్ దళారులుగా వ్యవహరించి డబ్బుల గురించి కార్మికులను చాలా ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి కార్మికులకు బ్యాంకులలో అకౌంట్స్ తెరిచి ఆ అకౌంట్‌ల ద్వారా వారికి నెలనెలా జీతాలు చెల్లించే విషయం కూడా చెప్పమని నేను కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి: అధ్యక్షా, జీఓఎంఎస్ నెం.2051 ప్రకారం రంగా రెడ్డి గారు చెప్పిన విధంగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ద్వారా పని చేసే ఉద్యోగులు 5 లక్షల మంది లేరు. ఆశ్చర్యం వేసే విషయమేమిటంటే కాంట్రాక్ట్ క్రింద పని చేసే ఉద్యోగులు 1,01,588 మంది, అవుట్‌సోర్సింగ్ క్రింద పని చేసే ఉద్యోగులు 30,949 మంది వున్నారు. మొత్తం. 1,32,537 మంది ఉద్యోగులు మాత్రమే పని చేస్తున్నారు. వారు చెప్పిన విధంగా 5 లక్షల మంది ఉద్యోగులు లేరని నేను మనవి చేస్తున్నాను. రెండవ మాట వారు జీఓఎంఎస్ నెం.214 ను ప్రస్తావించారు. జీఓఎంఎస్ నెం.214కు సంబంధించినంత వరకు అది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ద్వారా పని చేసే ఉద్యోగులకు వర్తించదనే మాట తమరికి మనవి చేస్తున్నాను. మూడవది ఈ కాంట్రాక్ట్ లేబర్‌లకు ఈ విధంగా పెంచే విషయం వుందా, లేదా అనే మాట ఆలోచిస్తే జీఓఎంఎస్ నెం. 2501 చదివినట్లైతే మొదట్లోనే అంతకు ముందు వుండే దానిని మేము పెంచలేదు. '' After careful examination of the above proposal, the Government hereby have to enhance the remuneration to the persons being taken on Out Sourcing on contract basis to the following categories''. కాబట్టి ఈ జీఓఎంఎస్ నెం. 2501 తేది.13.07.2004న విడుదల చేశారు. అంతకు ముందే ఆ స్కేలు అంతా కూడా పెంచి ఇవ్వడం జరిగిందనే మాట తమరికి మనవి చేస్తున్నాను. పీఆర్‌సీ ప్రకారం ఇవ్వడం జరిగిందనే మాట కూడా మీకు మనవి చేస్తున్నాను. అంతకు ముందు 1999వ సంవత్సరం పీఆర్‌సీ ప్రకారం జూనియర్ స్టెనోకు రూ. 3,300/-లు, వుంటే, 2005వ సంవత్సరం పీఆర్‌సీ కి వచ్చేసరికల్లా జూనియర్ స్టెనోకు రూ. 4,900/-లు ఇచ్చాము. సీనియర్ స్టెనోకు రూ. 4,200/-లు, వుంటే రూ.6,200/-లు ఇచ్చాము. అదేవిధంగా టైపిస్టుకు రూ. 3,300/- లు, వుంటే రూ. 4,900/-లు ఇచ్చాము. డ్రైవర్‌కు రూ.3,200/-లు వుంటే రూ. 4,500/-లు ఇచ్చాము. నాలుగవ తరగతి ఉద్యోగస్థుడైన అటెండర్‌కు రూ.2,600/-ల నుండి రూ.3,900/-లకు పెంచడం జరిగింది. లిఫ్ట్ ఆపరేటర్‌కు రూ.2,000/- ల నుండి రూ.4,000/-లు, డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు రూ. 4,000/-ల నుండి రూ. 5,500/-లు, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌కు రూ. 4,500/- ల నుండి రూ.6,500/-లకు పెంచడం జరిగింది. తరువాత మూడవది ఏమిటంటే ఈ జీ.ఓ., ప్రకారం సక్రమంగా జీతాలు ఇస్తున్నారా, లేదా అనే దాని మీద మేము ఒక కమిషన్‌ను కూడా వేయడం జరిగింది. Outsourcing దీనికి సంబంధించినంత వరకు కూడా జి.ఓ.ఎం.ఎస్.నెం.214కు అనుగుణంగానే నడుచుకోవాల్సిన విధంగా చేయవల్సిన పరిస్థితిని కూడా మేము మెన్షన్ చేశాం. అట్లానే 14.2.2004న delegation of powers, extension of advance

employeesను కూడా హెచ్.ఓ.డి.ల్లో ఏర్పాటు చేశాం. అట్లాగే, 6.10.2009వ తేదీన implementation of Rule of Reservationను కూడా క్రొత్తగా అమలు చేసేందుకు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి నెల కాంట్రాక్టు ఉద్యోగస్థులకు, అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్థులకు ఖచ్చితంగా మొదటి తారీఖునే జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకొనేందుకు ఒక విధానాన్ని, నిబంధన పెట్టడం జరిగింది. ఆ విధంగా చర్యలు త్వరలో తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. అవుట్ సోర్సింగ్ విధానంలో ఏమైనా థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా పొరపాట్లు జరిగితే వాటి పరిష్కారానికి అనువుగా క్రొత్తగా ఒక గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేశాం. గ్రీవెన్స్ సెల్‌లో కూడా పరిష్కారంకానటువంటి విషయాలను ప్రభుత్వం పరిశీలన చేసి, ఏజెన్సీకి కాంట్రాక్టు ఉద్యోగస్థులను చేర్చుకోవడానికి గానీ, తీసివేయడానికి గానీ అవకాశం వుండే విధంగా ప్రభుత్వం జి.ఓ. 4051ను ఇష్యూ చేయడం జరిగింది. ఆ జి.ఓ.ద్వారా సమస్యను పరిష్కరిస్తుందని తెలియజేస్తున్నాను. అందువల్ల అవుట్ సోర్సింగ్ విధానం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం వారి విషయంలో అన్ని విధాల చర్యలు తీసుకుంటుంది. వారికి సేఫ్టీ వున్నదనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా జి.ఓ. 4271, తేది. 1.11.2008 ప్రకారం, ఈ గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులకు ఇంకో విషయాన్ని కూడా గుర్తుకు తెస్తున్నదేమిటంటే, ''As a measure of protection to the genuine contract and outsourcing persons, they may not be discontinued without admonition to the employer. These categories can be replaced normally on the grounds of dissatisfied service, indiscipline and more importantly on the occasion, as determined for the employer not as per the whims and fancies of the agencies''. కాబట్టి ఏజెన్సీల ఇష్టప్రకారం చేర్చుకోవడం, తీసివేయడమనేదే కాకుండా ఈ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలకు సంబంధించినంతవరకు కాంట్రాక్టు ఉద్యోగులకు సేఫ్టీ వుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సక్రమంగా కాంట్రాక్టు ఉద్యోగస్థులకు జీతాలు చెల్లించడంలేదనే విషయంలో ఏదైనా కంప్లైంట్ వుంటే మాకు లిఖితపూర్వకంగా అందజేయండి, ప్రభుత్వానికి పవర్స్ వున్నాయి. తప్పకుండా కాంట్రాక్టు ఉద్యోగస్థులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, 5,40,000 మంది కాంట్రాక్ట్ పద్ధతిన అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగస్థులు పనిచేస్తున్నారనేది వాస్తవం. మీకు మొత్తం వివరాలు రాష్ట్ర వ్యాప్తంగా కావాలంటే వాటిని మేము సేకరించి గౌరవ మంత్రి గారికి ఇస్తాం. ఇక్కడ వున్నటువంటి మొత్తం శాసనసభ్యుల నియోజకవర్గాల్లో ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ. ప్రకారం కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగస్థుల విషయంలో ఎక్కడ కూడా జి.ఓ. ప్రకారంగా అమలు కావడం లేదు. కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగాలు ఇచ్చి వారి పొట్ట కొడుతున్నారు. వాళ్లకు అన్యాయం జరుగుతున్నది. వాళ్లకు మూడు నెలలకు ఒకసారి కనీస వేతనాలను అమలు చేయాలి. ఉదాహరణకు ప్రకాశం జిల్లా మరియు గుంటూరు, విజయవాడ మండల రెవిన్యూ కార్యాలయంలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగస్థులకు వారికి 20 నెలల నుంచి జీతాలు ఇవ్వలేదు. జీతాలు ఇవ్వడం లేదని ఇక్కడ మనవద్దకు వచ్చి వారు మొరపెట్టుకోవడం జరిగింది. హైదరాబాదు, ఉస్మానియా జనరల్ హాస్పిటలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు ఉద్యోగస్థులకు కూడా చాలా కాలం నుంచి వేతనాలు ఇవ్వడం లేదు. ఈ రకంగా అనేక మంది బాధితులు వచ్చి ఫ్లోర్ లీడర్స్‌కు చెప్పుకోవడమనేది జరుగుతున్నది. చాలా అన్యాయం జరుగుతుంది. దయచేసి ఒక ప్రత్యేకమైన దృష్టితోటి మీరు దాని కొరకు కావల్సినటువంటి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారంగా వారికి మినిమమ్ వేజెస్‌ను ఇచ్చే విధంగా జి.ఓ.ను ఖచ్చితంగా అమలుచేయండి. అమలు చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని చెబుతూ మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఉ.9.40

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, మంత్రి గారు ఏం చెప్పారంటే, ఎవరెవరు మినిమం వేజెస్ సకాలంలో ఇవ్వడం లేదో మా దృష్టికి తీసుకురండి, చర్య తీసుకుంటామని. నేను రెండు మూడు ఇప్పుడే చెబుతాను. నేను ప్రెసిడెంటును. సోషల్ వెల్ఫేర్ హాస్టల్సులో ఉండే ఉద్యోగులకు 2009 జూన్ నుంచి 8 నెలలుగా జీతాలు రావడం లేదు.

రెండవది, మినిమం వేజెస్ యాక్టుని ఎక్కడ ఉల్లంఘిస్తున్నారంటే, మన అసెంబ్లీలో సెక్యూరిటీలో హోం గార్డ్సుగా పని చేస్తున్న వారికి రూ.3,900 ఇస్తున్నారు. మినిమం రూ.4,900 అని జీవో తెచ్చాము. ఈ హోం గార్డ్సు విషయంలో యాక్టును ఉల్లంఘిస్తున్నందుకు ఎవరి మీద కేసు పెట్టాలి? చీఫ్ మినిస్టరు గారి మీదా? హోం మినిస్టరు గారి మీదా? ఫైనాన్సు మినిస్టరు గారి మీదా? ఎవరి మీద కేసు పెట్టాలి? అలాగే గవర్నమెంటు కాలేజీల్లో అవుట్‌సోర్సింగ్ వాళ్లకు సకాలంలో జీతాలు రావడం లేదు. ప్రైవేటు వాళ్ల మీద – కంపెనీలు చాలా వాటి మీద మినిమం వేజెస్ యాక్టు ఉల్లంఘించారని లేబర్ డిపార్టుమెంటు ద్వారా చాలా కేసులు పెడుతున్నాం. ప్రభుత్వం ఇష్యూ చేసిన జీవోను ప్రభుత్వ విభాగాలే ఉల్లంఘిస్తే ఎవరి మీద కేసులు పెట్టాలి? ఆర్థిక శాఖా మంత్రి గారి మీదా? హోం మినిస్టరు గారి మీదా?

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు): స్పీకర్ సార్. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ అని రెండు విధాలుగా ఉద్యోగాలిచ్చారు. ఇందులో రెండు విషయాలున్నాయి. ప్రభుత్వాన్ని డైరెక్టుగా అడుగుతున్నాను. కాంట్రాక్టు మీద ఉద్యోగులను అప్పుడు తీసుకున్నారు. ఇప్పుడు వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తారా అనేది ఒకటి.

రెండవది, అవుట్‌సోర్సింగ్ కింద టెండర్సు పిలిచారు. కడప జిల్లాలో అయితే మరీ ఘోరం సార్. గత కడప జిల్లా సమీక్షా సమావేశంలో కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాను. మాకు 'రిమ్సు' రాజీవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఉంది. అలాగే యోగి వేమన యూనివర్సిటీ అని కొత్తగా పెట్టారు సార్. అలాగే ఆర్‌టిపిపిలో దాదాపు 600 మెగావాట్సు కొత్తగా యాడ్ చేశారు. ఈ మూడు ఇన్స్టిట్యూషన్సుకు కలిపి అవుట్‌సోర్సింగ్ టెండరు పిలిచారు. ఒకరే వ్యక్తి అవుట్‌సోర్సింగ్ చేస్తున్నారు. చాలా దురదృష్టం సార్. ఒక్కొక్క నిరుద్యోగి వద్ద రూ.50 వేలు నుంచి రూ.1 లక్షా 50 వేల వరకూ వసూలు చేస్తున్నారు. ఎంత ఘోరం అంటే, నా నియోజకవర్గంలో ఒకబ్బాయి నుంచి మార్చిలో రూ.1 లక్షా 30 వేలు తీసుకున్నారు.

అందువల్ల ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. గవర్నమెంటు ఈ అవుట్‌సోర్సింగ్ వాళ్ల విషయంలో ఇప్పటికైనా మినిమం వేజెస్ అమలు చేస్తుందా? తర్వాత ఈ కాంట్రాక్టర్లు ఎవరు? మరీ ముఖ్యంగా కడప జిల్లాలో ఒకే వ్యక్తికి కాంట్రాక్టు ఇచ్చారు. ఆ వ్యక్తి ఎవరు? ఆ వ్యక్తి నిజంగా మినిమం వేజెస్ ఇస్తున్నారా? నిరుద్యోగుల నుంచి డబ్బులు తీసుకున్న విషయం వాస్తవమా కాదా?

తర్వాత, కాంట్రాక్టు విషయం సరే. అది డిఫరెంట్. పదేళ్ల క్రితమే తెలుగుదేశం ప్రభుత్వంలో తీసుకున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నారా?

డా. ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, రెండు విషయాలు స్పెసిఫిక్‌గా అడుగుతాను. మంత్రి గారు చెప్పినట్లే 1 లక్షా 50 వేల వరకూ ఉద్యోగులుంటే వారిలో ఎస్‌సి, ఎస్‌టిలు 10 వేల మంది కంటే ఎక్కువ ఉండరు. వాస్తవానికి ఏ 25 వేలో, 30 వేల మందో ఉండాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా నేను చేతులు జోడించి అడుగుతున్నాను, ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ప్రభుత్వం కల్పిస్తున్నవే. కాబట్టి ఇప్పటికైనా దయచేసి, అవుట్‌సోర్సింగ్ లోను, కాంట్రాక్టులోను ప్రభుత్వ సహాయం ఏ విధంగానైనా పొందుతున్నవారు భారత రాజ్యాంగపరంగా ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్సు పాటించాలని, ఇందుకు మంత్రి గారు సమాధానం చెప్పాలనీ కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్: అధ్యక్షా, చాలా మంది గౌరవ సభ్యులు మంత్రి గారి దృష్టికి తెచ్చారు. అవుట్‌సోర్సింగ్‌లో చాలా మంది అమాయక నిరుద్యోగులు ఎక్స్‌ప్లాయిటేషనుకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పని చేసే సమయంలో గాని, అవుట్‌సోర్సింగ్‌లో తీసుకునే టైములో గాని మహిళల్ని రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

అలాగే నా నియోజకవర్గం పిఠాపురం మునిసిపాలిటీలో చాలా మంది హెల్పర్సును అవుట్‌సోర్సింగ్‌లో తీసుకున్నారు. వారికి గత 6 మాసాలుగా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. వెంటనే తప్పనిసరిగా ఈ సమస్యలు పరిష్కరించాలని, ఈ మునిసిపాలిటీలో అవుట్‌సోర్సింగ్‌లో తీసుకున్న ఉద్యోగులందరికీ వెంటనే జీతాలు చెల్లించే విధంగా వారికి చెప్పాలనీ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది చెప్పారు. అయితే అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలలో అవకతవకలు జరుగుతున్నాయని గాని, రెగ్యులర్ పేమెంట్సు జరగడం లేదని గాని, తక్కువ పేమెంట్సు ఇస్తున్నారని గానీ ఇంతవరకూ ప్రభుత్వ దృష్టికి ఎటువంటి కంప్లయింట్సూ రాలేదు. మీరు స్పెసిఫిక్‌గా రాసి ఇవ్వండి. ఎవరైతే యాక్టుని వయొలేట్ చేస్తున్నారో వారి విషయంలో తప్పనిసరిగా చర్య తీసుకుంటామని హామీ ఇస్తున్నాను.

కడప జిల్లాలో 3 సంస్థలకు ఒకే కాంట్రాక్టరు అని డి.ఎల్. రవీంద్రారెడ్డి గారన్నారు. కాని అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీకి కాంట్రాక్టరు అనే పాయింట్ లేదు అధ్యక్షా. డిస్ట్రిక్ కలెక్టరు, డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్‌లతో జిల్లాల్లో ఒక కమిటీ ఉంటుంది. ఎవరు అవుట్‌సోర్సింగ్ ఉండాలి, ఎవరు ఉండకూడదు, కండిషన్సు ఏమిటీ అనేది ఈ కమిటీ విచారించిన తర్వాత నిర్ణయించడం జరుగుతుంది. కమిటీలో ఎవరు తక్కువ కోట్ చేస్తారో ఆటోమేటిక్‌గా వారికి రావడం జరుగుతుంది. దీనిలో ఒక వ్యక్తి ప్రమేయం గాని, ఒక వ్యక్తికి ఇవ్వాలని గాని ఈ ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను.

తర్వాత, 5 లక్షల మంది ఉన్నారని రంగారెడ్డి గారన్నారు, 5 లక్షల మంది లేరు, 51 వేల మంది ఉన్నారని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో సభ్యులు చెప్పినవి నోట్ చేసుకున్నాము. డిపార్టుమెంటువారు

నోట్ చేసుకున్నారు. తప్పకుండా ఇన్ఫర్మేషను తెప్పించి, నిజంగా ఎక్కడైనా పొరబాటు జరిగితే, తప్పకుండా యాక్షను తీసుకుంటాము.

గవర్నమెంటు తేది 30-9-2008న రిజర్వేషను అమలు జరపాలనే పాయింటు మీద ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు రిజర్వేషను ఇవ్వడం జరిగింది. తప్పకుండా రూల్ ఆఫ్ రిజర్వేషనును అమలు చేస్తాము. 30-9-2008న ఆర్డరు కూడా ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను.

## పాఠ్య పుస్తకాల ముద్రణ

ప్రశ్న నెం.62(1328)

సర్వశ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి(శ్రీశైలం), బి. సారయ్య(వరంగల్ ఈస్ట్), జి. వీరశివారెడ్డి(కమలాపురం), ఆర్. సూర్యప్రకాశరావు(రాజమండ్రి సిటీ), టి. నందీశ్వర్‌గౌడ్(పటాన్‌చెరువు), టి. బాలరాజు(పోలవరం) – గౌరవనీయులైన అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ పాఠ్య పుస్తక ముద్రణాలయం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలను ముద్రించి ఉచితంగా సరఫరా చేసేందు కోసం ప్రతి సంవత్సరం, కోట్లాది రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ. రాబోయే విద్యా సంవత్సరం కోసం పాఠ్య పుస్తకాలను ముద్రించడానికి ప్రభుత్వం ఈ రోజు

వరకు ఎలాంటి చర్యలను తీసుకోలేదన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆంధ్రప్రదేశ్ పాఠ్య పుస్తక ముద్రణాలయం శాఖ మంత్రి ( శ్రీ మహ్మద్ సయ్యద్ అహ్మదుల్లా) :**

అ. అవునండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఏరాసు ప్రతాప రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను ముద్రించి ఉచితంగా సరఫరా చేయడానికి ప్రతి సంవత్సరం ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోందా అంటే అవునని వారు సమాధానం ఇచ్చారు. సంతోషం. రాబోయే విద్యా సంవత్సరం కోసం పాఠ్య పుస్తకాలను ముద్రించడానికి ప్రభుత్వం ఈ రోజు వరకూ ఎలాంటి చర్యలను తీసుకోలేదన్న విషయం వాస్తవమా అంటే లేదండీ అన్నారు. మీ ద్వారా 3 క్వశ్చన్సు అడుగుతున్నాను. ఒకటి – అకడమిక్ ఇయర్ ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? ఏప్రిలా, మేయా, జూనా, జూలయ్యా, ఆగస్టా? ఎప్పటి లోపల ఈ పుస్తకాలు ఇవ్వాలి? రెండు – ఎన్ని కోట్ల పుస్తకాలు ఈ రాష్ట్రంలో అవసరం అధ్యక్షా? ప్రతి సంవత్సరం ఉచిత పుస్తకాలు మనం ఇవ్వడంలో జాప్యానికి కారణం ఏమిటి? ఇవి చెప్పేక మిగతావి అడుగుతాను అధ్యక్షా.

శ్రీ మహ్మద్ సయ్యద్ అహ్మదుల్లా : గౌరవ సభ్యులు అడిగిన దానికి సమాధానం – ఈ సంవత్సరం మొత్తం ప్రింటు చేయాల్సిన పుస్తకాలు 5 కోట్ల 19 లక్షలు. తేది 22-2-2010 నాటికి ప్రింటు అయినవి 1 కోటి 24 లక్షలు. గత సంవత్సరం ఈ తేదీకి కేవలం 6 లక్షలు ప్రింటు అయినాయి. ఏప్రిల్ 15, 2010 నాటికి అన్ని పుస్తకాలు ప్రింటు చేసి, సప్లయి చేస్తాము. సభ్యులు అడిగిన అన్నిటికీ సమాధానం చెబుతాను. జూన్ నుండి ఎకడమిక్ ఇయర్ స్టార్టు అవుతుంది. ఏప్రిల్ నాటికే సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకుంటాము.

ఉ.9.50

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు : అధ్యక్షా, సామన్య, మధ్యతరగతి, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాల వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. ఆ పిల్లల భవిష్యత్తుని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తోంది. ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు, కాస్మోటిక్స్ తదితర సామాగ్రిని ప్రజా ప్రతినిధులకు తెలియకుండా అందించడం జరుగుతోంది. గౌరవ మంత్రిగారు, ఈ విషయంలో స్పందించి ప్రజా ప్రతినిధులకు తెలిసే విధంగా ఒక ఆర్డర్ జారీ చేసి, వారి అనుమతిని తీసుకొని, పంపిణీని జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను సకాలంలో ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే జరుగుతోంది. పూర్తి స్థాయిలో పుస్తకాలను ముద్రించి ఇచ్చే కెపాసిటి మన ముద్రణాలయానికి లేదు. ముద్రణ నిమిత్తం ప్రైవేటు వారికి ఇవ్వాల్సి వస్తోంది. విద్యార్థులకు అందజేయడానికి పది కోట్ల పుస్తకాలు కావాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే 7 కోట్ల పుస్తకాలు కావాల్సి ఉంటుంది. గత సంవత్సరం ఈ సమయానికి 60 లక్షల పుస్తకాలు మాత్రమే ప్రింట్ అయ్యాయి. ఈ సంవత్సరం 5 కోట్ల పుస్తకాలు ప్రింట్ అయ్యాయని చెపుతున్నారు. ఇది కేవలం మాటలకే పరిమితమైంది తప్ప వేరే కాదు. ఈ రోజు మీరు కాంట్రాక్ట్‌లు ఎవరికి ఇచ్చారు? ఏ బేసిస్‌పై వారికి ఇచ్చారు? పేపర్ కొనుగోళ్లలో కూడా చాలా అవకతవకలు జరిగాయి. ప్రభుత్వం కొన్నప్పుడు పేపర్‌లో అవకతవకలు ఉన్నాయి. వేస్టేజీ గురించి అవకతవకలు ఉన్నాయి. ఇ.పి.సి. సిస్టమ్ ద్వారా కాంట్రాక్టులు ఇచ్చి సరైన సమయంలో వారికి పుస్తకాలు సరఫరా చేయకపోతే వారిపై పెనాల్టీ క్లాజ్‌లు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ సయ్యద్ అహ్మదుల్లా : అధ్యక్షా, టెండర్స్ ఫైనలైజేషన్ నిమిత్తం ఒక కమిటి ఉంది. దీంట్లో ప్రిన్సిపల్ సెక్రెటరీ స్కూల్ ఎడ్యుకేషన్, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఫైనాన్స్, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇండస్ట్రీస్, కమీషనర్ గవర్నమెంట్ ప్రెస్, కమీషనర్ స్కూల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ టెక్స్ట్‌బుక్స్ ఉన్నారు. వీరు టెండర్లను ఫైనలైజ్ చేస్తారు. దీంట్లో అవకతవకలు జరగడానికి ఆస్కారం లేదు. ప్రభుత్వం అదనంగా రూ.20 కోట్లను ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఇచ్చారు. దీనికి ముఖ్యమంత్రిగార్కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గత సంవత్సరం పేమెంట్ లేట్ కావడం వల్ల ఆలస్యం జరిగింది. ఈ సంవత్సరం రూ.20 కోట్లు అదనంగా ఇచ్చారు కాబట్టి సమయానికి సప్లై చేస్తాము. క్వాలిటీ కూడా బాగా ఉంటుంది.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు : అధ్యక్షా, ఈ సంవత్సరం పూనం మాలకొండయ్య గారు కమీషనర్‌గా ఉండి శ్రద్ధ తీసుకొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పాఠ్యపుస్తకాల విషయంలో చాలా అవకతవకలు జరిగాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి అనేక పర్యాయాలు తెచ్చినా పట్టించుకోలేదు. ఈ సంవత్సరం చాలా బాగా చేశారు. ఈ క్రెడిట్ కమీషనర్ గార్కే దక్కుతుంది. ఈ పాఠ్యపుస్తకాల ముద్రణ 170 మంది ప్రింటింగ్ ప్రెస్

వార్కి ఇచ్చారు. దీంట్లో కొన్ని పొరపాట్లు జరిగాయి. ఒక్కొక్క ప్రింటింగ్ ప్రెస్ వారే ఐదారు బినామి పేర్లతో తీసుకొన్నారు. ఇటువంటి అవకతవకలను అరికట్టాలి. పుస్తకాల ముద్రణ క్వాలిటీ దెబ్బ తింటోంది. క్వాలిటీ విషయంలో కూడా శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను. పుస్తకాల పేపర్ మంచిది సప్లై చేయడం లేదు. మంచి పేపర్ సప్లై చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. సీతా దయాకర్‌రెడ్డి (దేవరకద్ర): అధ్యక్షా, గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం సక్సెస్ స్కూల్స్ పేరుతో ఆరవ తరగతి నుండి ఇంగ్లీష్ మీడియం, సెంట్రల్ సిలబస్‌గా మార్చడం జరిగింది. తెలుగు మీడియం విద్యార్థులకు ఆరవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో అన్ని సబ్జక్టులు బోధిస్తే కష్టమౌతుందని ఆ రోజు చెప్పినా వారి కోసం అడీషనల్‌గా ఎక్కడా ఉపాధ్యాయలను రిక్రూట్ చేయకుండా, ఉన్న ఉపాధ్యాయులతోనే బోధన చేయించారు.

మిస్టర్ స్పీకర్ : ఇది టెక్ట్స్ బుక్స్‌కి సంబంధించిన ప్రశ్న. మీరు దీనిపైనే మాట్లాడాలి.

శ్రీమతి కె. సీతా దయాకర్‌రెడ్డి : అధ్యక్షా, ఉపాధ్యాయులకు స్పెషల్ ట్రైనింగ్ ఇచ్చారు. ఇంగ్లీష్ మీడియం బోధించడానికి ఎక్కడా ఉపాధ్యాయులను నియమించలేదు. గత సంవత్సరం ఫిబ్రవరి నెల వరకు టెక్ట్స్ బుక్స్ రాలేదు. ఇంగ్లీష్, సైన్స్ పుస్తకాలు ఇప్పటి వరకూ రాలేదు. ఈ సంవత్సరం ఆరవ తరగతి నుండి ఏడవ తరగతికి విద్యార్థులు వెళ్లారు. పేరంట్స్ మరియు మేధావుల నుండి వచ్చిన వత్తిడి మేరకు సి.బి.ఎస్.ఇ. సిలబస్ నుండి స్టేట్ సిలబస్‌కి మార్చడం జరిగింది. ఇప్పటి వరకు పాఠ్య పుస్తకాలు ఇంకా ఇవ్వలేదు.

(మైక్ కట్ చేయబడింది.)

శ్రీ మహమ్మద్ సయ్యద్ అహ్మదుల్లా : అధ్యక్షా, ఈ సంవత్సరం బుక్స్ ప్రింట్ చేయించడానికి 126 ప్రైవేటు ప్రింటింగ్ ప్రెస్‌లకు ఇచ్చాము. పేపర్ క్వాలిటి నిమిత్తం ల్యాబ్‌లో టెస్ట్ చేస్తాము. పేపర్ క్వాలిటీలో తేడా వస్తే తప్పకుండా చర్యలు తీసుకొంటామని టెండర్స్ కండీషన్స్‌లోనే పెట్టాము. అవసరమైతే వారి పేపర్‌పై పెనాల్టీ వేయడానికి కండీషన్స్ పెట్టాము. సభ్యురాలు సపరేట్ క్వశ్చన్ వేస్తే వారికి కూడా సమాధానం చెపుతాను.

మిస్టర్ స్పీకర్ : ఫిబ్రవరి వరకు టెక్ట్స్ బుక్స్ రాలేదని వారు తెలియజేస్తున్నారు.

శ్రీ మహమ్మద్ సయ్యద్ అహ్మదుల్లా : అధ్యక్షా, చర్యలు తీసుకొంటాము.

## వ్యవసాయ రంగం కోసం తత్కాల్ కనెక్షన్లు

ప్రశ్న నెం.63(1489)

Sarvasri Pocharam Srinivasa Reddy(Banswada), Ch. Prabhakar(Denduluru), V. Chander Rao(Kodad), M. Chandra Sekhar(Jadcherla), G. Jaipal Yadav(Kalwakurthy), P. Mahender Reddy(Tandoor) , Venkata Praveen Kumar Reddy(Thamballapalli) – Will the Chief Minister be pleased to state:

a) The district-wise of tatkal connections under agricultural category in the State.
b) The rate per unit being charged for the said connections;

c) Whether free power scheme will also be implemented for tatkal connections;
d) The total amount of dues accumulated under the said connections; and
e) The number of connections disconnected?

ON BEHALF OF THE CHIEF MINISTER (MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION) (SRI PONNALA LAKSHAMAIAH) :

a) Details of district-wise Tatkal connections are given below:

| S. No. | District | Tatkal connections released as on 31.12.09 |
|---|---|---|
| 1. | Srikakulam | 3935 |
| 2. | Vizianagaram | 5258 |
| 3. | Visakhapatnam | 3615 |
| 4. | East Godavari | 6696 |
| 5. | West Godavari | 17374 |
| 6. | Krishna | 23862 |
| 7. | Guntur | 22039 |
| 8. | Prakasam | 28331 |
| 9. | SPS Nellore | 13584 |
| 10. | Chittoor | 28468 |
| 11. | Kadada | 17199 |
| 12. | Ananthapur | 17112 |
| 13. | Kurnool | 15031 |
| 14. | Mahaboobnagar | 15804 |
| 15. | Nalgonda | 23843 |
| 16. | Medak | 11821 |
| 17. | Ranga Reddy | 4879 |
| 18. | Hyderabad | 0 |
| 19. | Warangal | 12885 |
| 20. | Karimnagar | 26116 |
| 21. | Khammam | 14370 |
| 22. | Nizamabad | 17435 |
| 23. | Adilabad | 11977 |
| | Total | 3,41,634 |

b) Nil for farmers who are eligible otherwise for free power with effect from October 2008. 20 Paise, 50 Paise, Rs. 1.00 for other categories of farmers.
c) Yes, Sir.
d) An amount of Rs. 23.32 crores accumulated dues under the said connections.
e) Ni, Sir.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెప్పారు. రాష్ట్రంలో ఈ రోజు మేజర్, మీడియం మరియు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద ఎంతైతే సాగుబడి అవుతోందో, అంతకు సరి

సమానముగా ఈ బోర్ వెల్స్ క్రింద, మోటర్స్ క్రింద సాగుబడి జరుగుతోంది. 3లక్షల41వేల తత్కాల్ కనెక్షన్స్ ఇచ్చినట్లు మంత్రి గారు సమాధానం చెప్పారు. ప్రతి సంవత్సరం తత్కాల్ క్రింద ఎన్ని కనెక్షన్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ప్రకటించింది. ఎన్ని ఉచిత కనెక్షన్స్ ఇవ్వాలని ప్రకటించారు?

గత ఐదారు సంవత్సరాల క్రితం నుండి నేటి వరకు ఈ రెండు పథకాల క్రింద తాత్కాల్ క్రింద ఎన్ని కనెక్షన్స్ ఇచ్చారు, ఉచిత కనెక్షన్స్ క్రింద ఎన్ని కనెక్షన్స్ ఇచ్చారు?

ఉ.10.00

అదే విధంగా కనెక్షన్సు యివ్వడమే కాకుండా వాటికి సరిపడినన్ని డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ కాని, మెటీరియల్సు గాని వీటన్నిటికీ అక్కడ అందజేశారా? అంతేగాకుండా ఇంకా కనెక్షన్సు యివ్వకుండా ఎన్ని దరఖాస్తులు పెండింగ్ వున్నాయి? వాటన్నింటికీ ఎప్పటిలోగా కనెక్షన్సు యిస్తారు? అవసరమైన మెటీరియల్సు ఎప్పటిలోగా యిస్తారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రతిసంవత్సరం ఎన్ని తత్కాల్ కనెక్షన్సు యిచ్చారని ప్రస్తావించారు. 2002-03, 2003-04 రెండు సంవత్సరాలకూ 84,523, అలాగే 2004-05 నుంచి 2009-10 ఈ జనవరి చివరి నాటికి 2 లక్షల 64 వేల 944 యివ్వడం జరిగింది. అంటే సుమారు, సగటున 45 వేలు కనెక్షన్సు వస్తున్నాయి. ఆ రెండు సంవత్సరాలకూ సగటున సంవత్సరానికి 42,262 కనెక్షన్సు వస్తున్నది. ఈ 5 సంవత్సరాలలో మరి 46 వేల 077 మాత్రం సగటున వస్తున్నది.

రెండవ ప్రశ్న పెండింగు కనెక్షన్సు ఎన్ని అని వారు అడిగారు. As on 31 st December,2009 నార్మల్ ప్లాన్‌లో ఏమో 29 వేల 880, తత్కాల్ స్కీమ్‌లో 76,361 పెండింగ్ వుంటే, టోటల్ నెంబర్ ఆఫ్ పెండింగ్ అప్లికేషన్స్ ఒక లక్షా ఆరు వేలకు గాను , నార్మల్ ప్లాన్‌లో 25,072 కనెక్షన్స్‌కు, అదే విధంగా తత్కాల్ కింద 39,822 కనెక్షన్సుకు, అంటే మొత్తం 64 వేలు 894 డి.డి.ల రూపేణా లబ్ధిదారులు డబ్బు చెల్లించడం జరిగింది. వీటికి మాత్రమే యింకా కనెక్షన్సు యివ్వడం జరగలేదు. ఇవి మాత్రమే పెండింగు వున్నాయి.

తర్వాత యిప్పుడు యిచ్చిన తత్కాల్ కనెక్షన్సుకు అన్నింటికీ కూడా యితర సామాగ్రి అంతా యిచ్చారా లేదా అని కూడా వారు అడిగారు. ప్రస్తుతం నడుస్తున్న వ్యవసాయ పంపుసెట్లకు సరైన రీతిలోనే అన్ని సమకూర్చడం జరుగుతుంది. ఆ రీతిలో యివన్నీ ఆపరేషన్‌లోనే వున్నాయని కూడా తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు సభలోయిక్కడ ప్రకటించారు. దానినే వారు సమాధానంగా చెప్పారు. సంవత్సరానికి ఉచిత కనెక్షన్సు 50 వేలు, తత్కాల్ కనెక్షన్సు కింద ఒక లక్ష కనెక్షన్సు అని అన్నారు. ఇది వారు యిచ్చినటువంటి ఆన్సర్. సార్ పేపర్ యిదిగోండి యిందులో వుంది( స్పీకరు గారికి చూపుతూ). మరి ఆ విధంగా ముఖ్యమంత్రి గారు యిచ్చిన హామీని యింతవరకూ అమలు చేశారా లేదా? రెండవది, వారు మరొక సమావేశంలో, ఈ తత్కాల్

కింద యిచ్చిన కనెక్షన్సును ఫ్రీ కనెక్షన్సు కింద అమలు చేస్తాస్తున్నామని కూడా అన్నారు. మేం ఈ విషయాలను గురించి గ్రామ స్థాయిలో, క్షేత్ర స్థాయిలో అధికారులను అడుగుతూ వుంటే వారు మాకు ఈ విషయమై రైటింగులో యింకా రాలేదు, మేము కూడా మీరు చెప్పిన మాటను విన్నామని చెప్పారు. కాబట్టి, నేను అడిగేది ఈ తత్కాల్ కింద యిచ్చిన కనెక్షన్సు అన్నింటినీ ఉచిత కనెక్షన్సు కిందికి మార్చబోతున్నారా?

మరో అంశం అధ్యక్షా, హై ఓల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ అని ఒక స్కీం పెట్టారు. ఈ సిస్టమ్ కింద రాష్ట్ర వ్యాప్తంగా యింతవరకూ ఎన్ని మండలాలలో అమలు చేశారు? మిగతా చోట్ల ఎప్పటిలోగా దానిని అమలు చేయబోతున్నారు? అలాగే, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు రైతులకు 9 గంటల కరెంటు సరఫరా చేస్తామని చెప్పి యిచ్చిన హామీని ఎప్పటిలోగా మీరు నిలబెట్టుకుంటారు? ఎప్పటి లోగా విద్యుత్ సరఫరా చేయడాన్ని అమలలోకి తెస్తారు?

మిస్టర్ స్పీకర్: మనం షార్ట్ డిస్కషన్ తీసుకున్నాము. 10 – 12 ప్రశ్నలడిగితే ఎలా? ఇన్ని ప్రశ్నలడిగితే ఎలా? సమ్ అదర్ ఫార్మ్ విల్ కం. ఇక లాస్ట్ క్వశ్చన్ అడగండి.

శ్రీ పోచారం శ్రీనివాసులు రెడ్డి : సార్, గౌరవ మంత్రి గారు వివిధ కనెక్షన్సుకు సంబంధించి మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. గత 6 సంవత్సరాలుగా, ఇది వరకు వున్నటువంటి కనెక్షన్స్‌కి తోడుగా, అంటే 100 కె.వి గాని, 25 కెవి గాని, 16 కె.వి ట్రాన్స్‌ఫార్మర్స్ గత అయిదున్నర సంవత్సరాలుగా ఎన్ని యిచ్చారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్ ఫార్మర్స్ ఒక్కటే యిస్తే సరిపోదు. ఇంకా సబ్‌స్టేషన్స్ అవసరం కూడా వుంటుంది. ఎందుకంటే, యిచ్చే కనెక్షన్స్‌కు సంబంధించి అవసరమైన లోడ్ మోయడానికి 33/11 గాని,132/33 గాని, 220/132 గాని, 400/220 గాని సరిపడు సబ్ స్టేషన్స్ కూడా అవసరం అవుతాయి. వాటిని ఎన్నిటిని వారు నిర్మించారు?

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ): అధ్యక్షా, మంత్రి గారు తత్కాల్ కింద యిచ్చినటువంటి కనెక్షన్సు గాని, అగ్రికల్చర్ కనెక్షన్స్ గాని దాదాపు 3 లక్షల దాకా యిచ్చామని చెబుతున్నారు. కాని దానికి తగిన విధంగా ఎక్కడా కూడా మౌలిక సదుపాయాలు కల్పించబడలేదు. జిల్లాలో ఎస్.ఇ. గారిని ఈ విషయమై అడిగితే వారి వద్ద పోల్స్ లేవు, వైర్సు లేవు అని అంటున్నారు. కనెక్షన్సు అయితే యిచ్చారు గాని, దానికి సంబంధించి అవసరమైన సబ్ స్టేషన్సు ఏవీ ఎక్కడా లేవు. ఈ రోజు లో ఓల్టేజ్ మూలంగా కనెక్షన్స్ వున్నచోట పంటలు ఎండిపోయే పరిస్థితి వుంది. కనెక్షన్సుకు తగినట్లుగా మౌలికమైన సదుపాయాలను కల్పించే విధంగా ప్రభుత్వం వారు ప్లాన్ చేసుకున్నారా లేదా? తగినటువంటి సబ్ స్టేషన్సునము, వైర్సును , పోల్సును కల్పించే విధంగా ప్రభుత్వం ప్లాన్ చేయాల్సివుంది. మరి ఆ ప్లాన్ ప్రభుత్వం చేస్తున్నదా? ఎందుకంటే రైతులు వారే సొంతగా డబ్బు ఖర్చు పెట్టుకుని పోల్సును కొనుక్కున్నప్పటికీ కూడా మెటీరియల్ లేక యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే మంత్రి గారిని, తగు విధంగా మౌలిక సదుపాయాలను కల్పించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

డా. పి. మహేందర్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో రంగా రెడ్డి జిల్లా నుంచి ఎక్కువ డబ్బులు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటుకు రావడం జరుగుతున్నది. రంగా రెడ్డి జిల్లా హైదరాబాదుకు దగ్గరలో వుంది. అయినప్పటికీ కూడా, అక్కడ తాండాలు ఎక్కువగా వున్నాయి. వాటిలో కరెంటు లేని పరిస్థితి వుంది. ఈ రంగారెడ్డిలో

రైతులు రోజుకు ఒకరు చనిపోవడం జరుగుతున్నది.  నిన్న కూడా ఇబ్రహీంపట్నంలో నర్సింహ అనే వ్యక్తి చనిపోవడం జరిగింది. అధ్యక్షా, యిది అగ్రికల్చరుకు సంబంధించిన విషయమే. రైతులకు సంబంధించిన దానిని గురించే, నేను మంత్రి గారిని ఏమి చర్యలు తీసుకుంటారని అడుగుతున్నాను. రంగా రెడ్డి జిల్లా నుంచి ఎక్కువ డబ్బులు వస్తున్నాయి కాబట్టి, ఈ జిల్లాలో ఎక్కువ ట్రాన్స్‌ఫార్మర్స్, మండలాలలో సబ్ స్టేషన్సు ఎక్కువ యివ్వాలని చెప్పి తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చూస్తూ వుంటే , ఒక వైపు ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ యిస్తామని చెబుతున్నారు. కానీ, రాష్ట్రంలో క్రమేణా ఉచిత విద్యుత్ కనెక్షన్సును నిలపివేసి , ఏవైతే తత్కాల్ కింద మాత్రమే మేము కనెక్షన్సు యిస్తామని చెప్పి ప్రభుత్వం రైతుల నుంచి చార్జీలు వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు కనపడుతున్నది. నేను మంత్రి గారిని అడుగుతున్న విషయం యిక్కడ వారి సమాధానంలోనే చెప్పారు. అందులో వారు రైతులకు ఇతర కేటగిరీల కింద 20 పైసలు, 50 పైసలు, రూ. 1.00 దాకా కూడా మేం వసూలు చేస్తామని చెప్పారు. దీనికి ప్రాతిపదిక ఏమిటని , ఏ ప్రాతిపదిక మీద వసూలు చేస్తారు, ఏమిటి అని నేను మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. అలాగే, తత్కాల్ కింద ఒక్కొక్క కనెక్షన్‌కీ వారు ఎంత వసూలు చేస్తున్నారు? చార్జీ బేస్డా? డిపాజిట్ ఒకొక్క హార్స్‌పవర్‌కు ఎంత డబ్బు వసూలు చేస్తున్నారు? ఇప్పటి వరకూ ఈ తత్కాల్ కనెక్షన్స్ మీద రైతులు ఎన్ని కోట్ల రూపాయలు తమకు చెల్లించడం జరిగిందో తెలియజేయవలసిందిగా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

మరొక విషయం అధ్యక్షా, నేను మంత్రి గారిని అడిగేది వారే, వారి సమాధానంలో చెప్పారు. 2004 సంవత్సరం నుంచి 2009 వరకూ రూ. 2 లక్షల 65 వేల దాకా తత్కాల్ కింద కనెక్షన్సు వున్నాయని చెప్పారు. ఇంకా వారి దగ్గర ఉచిత విద్యుత్ కోసం 29 వేలకనెక్షన్స్ వున్నాయి, తత్కాల్ కింద 76 వేలున్నాయి అన్నారు.

వ్యవసాయం కోసం మేము ఉచిత విద్యుత్‌ను రైతులకు యిస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతాంగానికి ఒక హామీ యిచ్చింది. దానిని గురించి నేను అడుగుతున్నాను. అటువంటి పరిస్థితులలో ఈ తత్కాల్ స్కీముని నిలిపి వేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

శ్రీ తోట నర్సింహ (జగ్గంపేట): అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేది, దివంగత నేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఈ రాష్ట్రంలో రైతాంగం కోసం ఉచిత విద్యుత్ యిచ్చారు. దానికి సంబంధించి మరీ ముఖ్యంగా మా ప్రాంతం, మా జగ్గంపేట నియోజక వర్గంలోను, ఇతర నియోజక వర్గాలలో కూడా అగ్రికల్చర్ కనెక్షన్సు ద్వారా ఈ ఫ్రీ పవర్ రైతులకు ఉచితంగా యివ్వడం జరుగుతున్నది.

గత మూడు నాలుగు సంవత్సరాలుగా కొంత మంది రైతులకు ఎప్పటి నుంచి అయితే ఉచిత విద్యుత్ యిచ్చారో అప్పటి నుంచి ఎమ్.ఆర్.వో సర్టిఫికెట్స్ ప్రొడ్యూస్ చేసి, ఆ కన్సర్న్ డివిజినల్ ఆఫీసులలో వారి సర్వీసెస్‌ను రెగ్యులరైజ్ చేయవలసిందిగా కోరడం జరిగింది. డివిజినల్ ఆఫీసులో ఆ రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన ఎమ్.ఆర్.ఓ సర్టిఫికేట్స్ మిస్ అవడం మూలంగా కొంత మంది రైతులకు ఉచిత విద్యుత్ వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. మరీ ముఖ్యంగా మా జగ్గంపేట్ నియోజక వర్గం, ఇతర పత్తిపాడు గాని, తుని నియోజక వర్గాలలో రైతులకు ఉచిత విద్యుత్ వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

మొన్న 11వ తేదీ జరిగిన డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో దీనికి సంబంధించిన అంశాన్ని మా జిల్లా ఇన్‌ఛార్జ్ మినిష్టర్‌గారి దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. కొంతమంది రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు లేవు కనుక వారికి ఎన్.బి.ఎస్. (నో బిల్లింగ్ సర్వీసెస్) అని పెట్టాలని కోరాము. అయినప్పటికీ వారికి ఇప్పటివరకు ఇవ్వటం జరగలేదు. కనుక మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే అర్హత ఉన్న రైతులకు నో బిల్లింగ్ సర్వీసెస్ పెట్టి అవన్నీ రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: నరేంద్రకుమార్‌గారూ, what is your conclusion?

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: దాదాపు 3 లక్షల తత్కాల్ కనెక్షన్లు ఇస్తే అన్నింటికీ బ్రహ్మాండంగా సరిపోయే ట్రాన్స్‌ఫార్మర్స్ ఉన్నాయి, బ్రహ్మాండమైన సామర్ధ్యంతో మేము తయారుచేశామని చెబుతున్నారు. నేను మంత్రిగారిని ఛాలెంజ్ చేస్తున్నాను.

MR. SPEAKER: No challenges please.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: సర్ కంప్లీట్ చేయనీయండి. ఒకవైపు తత్కాల్ క్రింద రైతులవద్దనుండి డబ్బులు వసూలుచేస్తున్నారు. కోట్ల రూపాయలు కట్టించుకుంటున్నారు. అక్కడ ఒక్క క్రొత్త ట్రాన్స్‌ఫార్మర్ కూడా వేయకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌మీదే కనెక్షన్స్ ఇవ్వటం మూలంగా ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. రైతులు తీవ్రమైన ఇబ్బందులుపడుతున్నారు. దీనికోసం మీరు ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు?

MR. SPEAKER: Minister Garu, whatever is part of the Question, you answer to that. Remaining, you send the written answer to the concerned.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ప్రశ్నాపత్రంలో అయిదు ప్రశ్నలు ఉన్నాయి. మొట్టమొదట మీరు అవకాశం ఇస్తే మూడు ప్రశ్నలు వేశారు. తరువాత అనుబంధ ప్రశ్నలు అడుగమంటే మొదటి సభ్యులు, గౌరవనీయులు శ్రీనివాసులురెడ్డిగారు మొదటి మూడుతోపాటు మరో ఆరు ప్రశ్నలు వేశారు. తరువాత శోభానాగిరెడ్డిగారు, నరేంద్రకుమార్‌గారు, తరువాత రంగారెడ్డి జిల్లానుండి గౌరవసభ్యులు, తూర్పుగోదావరి జిల్లానుండి మరొక గౌరవసభ్యులు ప్రశ్నలు అడిగారు.

MR. SPEAKER: You are a very capable Minister. You can answer everything.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవసభ్యులు శ్రీనివాసులురెడ్డిగారు మాట్లాడుతూ తత్కాల్‌క్రింద, ఫ్రీ కరెంట్ క్రింద రాష్ట్రప్రభుత్వం ఎన్ని కనెక్షన్స్ ప్రకటించిందని అడిగారు. ఉచిత విద్యుత్‌క్రింద 50,000 కనెక్షన్లు, అదేవిధంగా తత్కాల్‌క్రింద లక్ష కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించిన మాట వాస్తవం.

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి అంతరాయం)

నేను చెప్పిన తరువాత ప్రశ్నకు అవకాశం ఉంటే సంతోషిస్తాను. ప్రశ్నకు అవకాశం లేకుండా, సమాధానం వినకుండా మాట్లాడుతూ ఉంటుంటే నేనేమి చేస్తాను?

MR. SPEAEKR: Let the Minister finish his reply.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఇప్పుడు పెండింగ్‌లో ఎన్ని కనెక్షన్లు ఉన్నాయని అడిగారు. ఆరు సంవత్సరాలు, ఏడు సంవత్సరాలనుండి....................

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి అంతరాయం)

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు: మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: కూర్చోవయ్యా, కూర్చో. వినటానికి ఇష్టంలేకపోతే అడిగేది ఎందుకయ్యా?

MR. SPEAKER: Dayakara Rao garu, please sit down.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: మీవారు ప్రశ్నలు అడిగారు. సమాధానం వినే ఓపికలేకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్: దయాకరరావుగారు, ప్లీజ్. ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయంటే, ఆరు సంవత్సరాలనుండి ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో చెబుతున్నారు. మీరు ఆన్సర్ వినకుండా మాట్లాడితే ఎట్లా? మినిష్టర్‌గారూ, మీరు చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: 50,000 మరియు లక్ష కనెక్షన్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ కూడా 7 సంవత్సరాలనుండి ఈరోజువరకు రైతుల కోరికమేరకు, డిపాజిట్స్ వచ్చిన మేరకు పెండింగ్ కనెక్షన్లు కేవలం 60,000 మాత్రమే ఉన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటే 1,50,000 ఇస్తామన్నప్పటికీ 3,00,000 పైచిలుకు కనెక్షన్లను రైతులు పొందిన వాస్తవాన్ని ఒకవైపు, పెండింగ్‌లో ఉన్న కనెక్షన్లు 60,000 మాత్రమే అన్న విషయాన్ని మరోవైపు గమనిస్తే వారు చేస్తున్న ఆరోపణలకు ఆస్కారమే లేదన్న విషయాన్ని అర్థంచేసుకోవచ్చు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి అంతరాయం)

Yes, 50,000 మరియు లక్ష కనెక్షన్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినది. రైతులు తమంత తాముగా కోరితే ఇప్పటివరకు, సమారు 7 సంవత్సరాలలో, సుమారు 3,40,000 పైచిలుకు కనెక్షన్లు ఇచ్చాము. As on today, the pending demand is approximately 68,000 connections only. So, there is no question of accusing the Government saying that the Government has not fulfilled the promise. What is this?

SRI P. KESAV: Sir, he is misleading the House.

(INTERRUPTIONS)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: చాల్లే, కూర్చోండి. ఏమి మాట్లాడుతున్నారు? ఎందుకు మాట్లాడతారు? అసెంబ్లీలో కూర్చుని ఊరికే బురదచల్లిపోదామనకుంటే ఎట్లా?

MR. SPEAKER: Confine to the subject.

SRI PONNALA LAKSHMAIAH: Sir, I am confining to the subject. They don't have patience to hear. తత్కాల్‌క్రింద కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం 2008 అక్టోబర్‌నుండి ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించింది. ఈ ఉచిత విద్యుత్ తత్కాల్ కనెక్షన్స్‌కు కూడా వర్తిస్తున్న వాస్తవాన్ని గుర్తించమని కోరుతున్నాను. అదేవిధంగా ఇప్పటివరకు తత్కాల్‌క్రింద వసూలు చేయవలసిన ఛార్జీలు 23 కోట్ల రూపాయల పైచిలుకు ఉంటే ఒక్క నయాపైసా కూడా రైతులనుండి ఇప్పటివరకు వసూలు చేయలేదనే విషయం కూడా గుర్తుంచుకోమని మనవిచేస్తున్నాను.

అదేవిధంగా హెచ్.వి.డి.ఎస్. ఇంప్లిమెంటేషన్ ఏవిధంగా ఉందని అడిగారు. ఈ హై ఓల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌క్రింద 4,90,003 వ్యవసాయ పంపుసెట్లకు ఈ స్కీమ్ వర్తింపచేయబడింది. ఈ సంవత్సరం సుమారు 1,01,747 పంపుసెట్లకు ఈ స్కీమ్ వర్తింపచేయబడింది. మొత్తం, as on today, 5,91,750 పంపుసెట్లకు రూ.1860 కోట్ల 13 లక్షలతో హెచ్.వి.డి.ఎస్.ను అమలుచేయటం జరిగింది. గౌరవసభ్యులు సబ్‌స్టేషన్స్‌గురించి అడిగారు. నావద్ద సమాచారం ఉన్నది. ప్రశ్న అడిగారు కాబట్టి సమాధానం ఇస్తాను, దయచేసి ఓపికగా వినమని కోరుతున్నాను. అధ్యక్షా, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎన్ని సప్లై చేశారని అడిగారు. 1-04-04 నుండి 31-01-10 వరకు 3,88,795 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఈ అయిదున్నర సంవత్సరాల్లో ఇచ్చాము. ఇవి గతంలో ఉన్నవాటితో కలిపితే, as on today, 7,11,000 ఉన్నాయి. అందులో 3,88,795 అంటే 50%కంటే అదనంగా ఈ అయిదున్నర సంవత్సరాలలో ఇచ్చాము. అంటే సంవత్సరానికి సగటున దాదాపు 67,547 ట్రాన్స్‌ఫార్మర్స్ ఈ అయిదున్నర సంవత్సరాల్లో ఇచ్చాము. అంతకుముందు 10 సంవత్సరాల్లో సుమారు 2 లక్షల కనెక్షన్స్ వారు ఇచ్చారు. సగటున సంవత్సరానికి 20,000 ఇచ్చారు. దీనికి సుమారు రూ.6,180 కోట్లు ఈ అయిదున్నర సంవత్సరాల్లో ఖర్చుపెట్టాము. ఇంకా వస్తున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ పథకానికి

దాదాపు రూ.12,000 కోట్లతో 33 కె.వి. సబ్‌స్టేషన్స్ 1400; 132 కె.వి. సబ్‌స్టేషన్స్ 30; 220 కె.వి. సబ్‌స్టేషన్స్ 20; 400 కె.వి. సబ్‌స్టేషన్స్ 3 ఈ 2010 నుండి 2014 లోపల, నాలుగు సంవత్సరాల కాలంలో, చరిత్రలో ఎప్పుడూ లేనంతగా రూ.12,000 కోట్లతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా సబ్‌స్టేషన్స్‌గురించి కూడా అడిగారు. సబ్‌స్టేషన్స్ వివరాలు ఈవిధంగా ఉన్నాయి. 1994 వరకు 33 కె.వి. సబ్‌స్టేషన్స్ 1266 ఉన్నాయి. ఆ తరువాత 2004 వరకు అంటే 10 సంవత్సరాల్లో 881 సబ్‌స్టేషన్స్ ఏర్పాటుచేసుకున్నాము. అదే ఈ అయిదున్నర సంవత్సరాల కాలంలో 33కె.వి. సబ్‌స్టేషన్లు 1488 ఏర్పాటుచేశాము. సగటున సంవత్సరానికి 298 ఇప్పుడైతే సగటున 88 సబ్‌స్టేషన్లు గత పది సంవత్సరాల కాలంలో, అంతకుముందు అంటే 1994 వరకు 50 ఏళ్లతో డివైడ్‌చేస్తే కేవలం 20 సబ్‌స్టేషన్లు మాత్రమే ఉన్నాయి. అదేవిధంగా 132 కె.వి. సబ్‌స్టేషన్లు 1994 వరకు 151 ఉంటే, 10 సంవత్సరాల కాలంలో 54 ఏర్పాటుచేస్తే ఈ అయిదున్నర సంవత్సరాల కాలంలో 69 సబ్‌స్టేషన్స్ ఏర్పాటుచేశాము. అదేవిధంగా 220 కె.వి. సబ్‌స్టేషన్స్ 1994 వరకు 41 వరకు ఉంటే, 10 సంవత్సరాల్లో 30 ఏర్పాటుచేస్తే, అయిదున్నర సంవత్సరాల్లో మరో 25 ఏర్పాటుచేయటం జరిగింది. అదేవిధంగా 400 కె.వి. సబ్‌స్టేషన్స్ 1994 వరకు ఒకటి కూడా లేకుంటే, 10 సంవత్సరాల కాలంలో 3, ఈ అయిదున్నర సంవత్సరాల కాలంలో 6 ఏర్పాటుచేసిన విషయాన్ని గుర్తుంచుకోమంటున్నాము.

ఉ10.20

అదేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పోల్స్ గురించి, వైర్స్ గురించి గౌరవ సభ్యురాలు అడిగారు. వాటికి సంబంధించిన సమాధానాలు ఇప్పుడే చెప్పాను. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, హైవోల్టేజి డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్, ఇతర సబ్ స్టేషన్స్ నిర్మాణమే వారికి సమాధానంగా ఉంటుంది. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలోని తండాలలో రైతులు చనిపోతున్న విషయం చెప్పారు. వాటికి సంబంధించిన వివరాలు ప్రభుత్వం దృష్టికి స్పెసిఫిక్‌గా తీసుకువచ్చినట్లయితే ప్రభుత్వం దానిపై చొరవ చూపి వాటి నివారణ చర్యలు చేపట్టగలదని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు నరేంద్ర కుమార్ గారు తత్కాల్ కనెక్షన్లకు ప్రాతిపదిక ఏమిటని అడిగారు. ఇది ఉచిత విద్యుత్ కాబట్టి ఈ ప్రాతిపదికకు గతంలో ఇచ్చిన గైడ్‌లైన్స్‌తో సంబంధం లేదనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అయినా వినదలుచుకుంటే చదువుతాను. 2008 నుంచి ఉచిత విద్యుత్ ఇస్తున్న సందర్భం పురస్కరించుకొని ఈ ప్రాతిపదిక అవసరం లేదని గుర్తు చేస్తున్నాను. అదేవిధంగా డిఎస్ఎమ్ మెజర్స్ ఉన్నట్లయితే......

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, ఐ థింక్ ఇటీజ్ ఇనఫ్...... ఫ్రీ కరెంట్ అంటున్నారు కదా? ఇటీజ్ ఇనఫ్.....

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః వారు అడిగారు కాబట్టి తమరు చెప్పమంటే చెబుతాను.....

మిస్టర్ స్పీకర్ః వద్దులేండి..... ఉయ్ విల్ గో టు నెక్ట్స్ క్వశ్చన్........

(తెలుగుదేశం సభ్యులుశ్రీ కె.హరీశ్వర్ రెడ్డి 400 కె.వి.సబ్ స్టేషన్స్ ఎవరు ఏర్పాటు చేశారని ప్రశ్నించారు)

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ సబ్ స్టేషన్స్ గురించి కాదు.

శ్రీ కె.హరీశ్వర్ రెడ్డి(పరిగి)(మైకు లేకుండా) ః మినిస్టర్ గారు అబద్ధం చెప్పారా లేదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అబద్ధమా? ఈచట్ట సభలో నాలాంటి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవాడు, బాధ్యతను గుర్తెరిగినవాడు అబద్దాలు చెప్పడనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః అధ్యక్షా, .........

మిస్టర్ స్పీకర్ః శ్రీనివాస రెడ్డి గారూ, మినిస్టర్ గారు అన్నింటికీ ఆన్సర్ చేశారు. ఎనీ అదర్ క్లారిఫికేషన్ అడగండి......

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః అధ్యక్షా, వారు తత్కాల్ క్రింద మూడు లక్షల 41 వేల 634 కనెక్షన్లు ఇచ్చామన్నారు. మేమడుగుతున్నది....... మీరు ఏదైతే హామీ ఇచ్చారో దాని ప్రకారం.........

మిస్టర్ స్పీకర్ః శ్రీనివాస రెడ్డి గారూ, Don't you understand what he said? అప్లై చేసుకున్న వాళ్లలో కనెక్షన్లు ఇవ్వాల్సిన వాటికి సంబంధించి మంత్రిగారు 60 వేల పైచిలుకు కనెక్షన్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని క్లియర్‌గా చెప్పారు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః 60 వేల పైచిలుకు కనెక్షన్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్న సమాచారం ఆయనకు ఎలా వచ్చింది?

మిస్టర్ స్పీకర్ః ఎట్లా వస్తుంది? డిపార్ట్‌మెంటు నుండి వస్తుంది.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః అధ్యక్షా, నా నియోజకవర్గంలోనే ఐదు వేల కనెక్షన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. మరి రాష్ట్రమంతటా 60 వేల పైచిలుకు కనెక్షన్లే పెండింగ్‌లో ఉన్నాయంటే ఎట్లా అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, Do you want to clarify anything?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః సర్టెన్లీ సర్, నో ప్రాబ్లం. బాన్స్‌వాడ నియోజకవర్గం గురించి చెప్పమంటారా?

మిస్టర్ స్పీకర్ః అక్కర్లేదు. స్టేట్ అంతా పెండింగ్‌లో ఉన్న వాటి గురించి చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః స్టేట్ అంతా కలిపి 64 వేల పైచిలుకు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పాను. డిమాండ్ డ్రాఫ్టులు వచ్చిన సంఖ్య మీ ముందుంచాను. ఇంకా రైతులు ముందుకొస్తే అవి కూడా తప్పనిసరిగా

తీసుకుంటాము. ఈ పెండింగ్ కనెక్షన్లకు సంబంధించి ఈ సంవత్సరానికి గాను ఈరోజే లక్షా 50 వేల కనెక్షన్ల మంజూరు కోసం జీవో ఇస్తున్నాము. దానికనుగుణంగా According to priority, connections will be released at the earliest possible.

(తెలుగుదేశం సభ్యులు తమ స్థానాల నుంచి లేచి నిలబడి అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ సిట్ డౌన్....... ఈ రోజే జీవో ఇస్తామని చెప్పారు..... దయచేసి కూర్చోండి....... లెటజ్ గో టు నెక్స్ట్ క్వశ్చన్..... మంత్రి గారు చెప్పింది వినకుండా మాట్లాడితే ఎలా? దయచేసి కూర్చోండి.......

## నివాస ప్రాంతాలలో టపాసుల దుకాణాలు

ప్రశ్న నెం**64(1323)**

శ్రీ డి.సుధీర్ రెడ్డి (ఎల్.బి.నగర్)- గౌరవనీయులైన హోమ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. హైదరాబాదులోని మలక్‌పేటలో సాయుక్రుప వ్యవసాయ మార్కెటు వద్ద, రాష్ట్రంలోని వివిధ ఇతర నివాస ప్రాంతాలలో అనేక బాణ సంచా దుకాణాలను (టోకు) అక్రమంగా నడుపుతున్న విషయం వాస్తవమేనా?

B. నివాస ప్రాంతాలలో బాణ సంచా దుకాణాలను నడపరాదని గౌరవ హైకోర్టు E™èþ¢Ææÿ$ÓË$ C_a¯èþ ÑçÙÄæý$… ÐéçÜ¢ÐèþÐóþ$¯é?

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోమ్ శాఖ మంత్రి(శ్రీమతి పి.సబిత) :**

అ. లేదండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి.సుధీర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు మొదటి ప్రశ్నకు సమాధానం లేదండీ అన్నారు. రెండవ ప్రశ్నకు కూడా సమాధానం లేదండీ అన్నారు. మూడవ ప్రశ్నకు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. కాని అధ్యక్షా, ఈ రోజున........

ప్రశ్న నెం .63(1489) (కొనసాగింపు)

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ఆ ప్రశ్న పూర్తయ్యిందండీ. మనకున్న సమయమే ఒక ప్రశ్నకు ఆరు నిమిషాలు. ఈ ప్రశ్న ఇంపార్టెంట్ కాబట్టి అరగంటకు పైగా సమయం తీసుకున్నాము. చాలా చర్చ జరిగింది. చాలా సేపు మాట్లాడారు. మీరు ప్రొటెస్ట్ చేయదలచుకుంటే మీ లీడర్‌కు అవకాశమిస్తాను. మీరంతా కూర్చోండి .......

(ఈ దశలో తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లబోయారు......)

ప్లీజ్ గో బ్యాక్....... మనకున్న సమయంలో క్వశ్చనవర్‌ను పూర్తి చేసుకుందాము. Don't make it a habit of coming into Well. Please go back and sit down.

(ప్రధాన ప్రతిపక్షనాయకుడిని ఉద్దేశించి ) మీ ప్రొటెస్ట్ రిజిస్టర్ చేస్తానంటే మైకు ఇస్తాను.......

శ్రీ నారా చంద్ర బాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా? నేను ........

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: సర్, ఐ వాంట్ టు క్లారిఫై ఆర్ అదర్‌వైజ్ పాయింటాఫ్ ఆర్డర్ ....

(INTERRUPTIONS)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఏదైనా ఒక ఇస్యూ వచ్చినప్పుడు మేం ప్రొటెస్ట్ చేయడం, దానిపై మళ్లీ అడగడం, ఒకవేళ మాకు అసంతృప్తి ఉన్నప్పుడు అవసరమైతే మళ్లీ క్వశ్చన్ చేయడానికి అవకాశముంటుంది. నేను వాచ్ చేస్తున్నాను. తత్కాల్ గురించి ఏం చెప్పారో నాకు అర్థం కాలేదు. 25 నిమిషాల నుంచి కూర్చోని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేశాను. పోనీ, మీకు అర్థమైతే మీరు చెప్పండి అధ్యక్షా నేను కూర్చుంటాను. .......

మిస్టర్ స్పీకర్: నాకు అర్థమైందండీ...... తత్కాల్ క్రింద ఇంకా 60 వేల పైచిలుకు కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి గారు చాలా క్లియర్‌గా ఒకసారి కాదు మూడు సార్లు చెప్పారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, అది ఇస్యూ కాదు. మూడు లక్షల 71 వేల కనెక్షన్లు ఇచ్చామన్నారు.

మిస్టర్ స్పీకర్: మూ డు లక్షల 71 వేలు కాదు. మూడు లక్షల 41 వేల పైచిలుకు......

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అదే అధ్యక్షా, మూడు లక్షల 41 వేల పైచిలుకు కనెక్షన్లిచ్చామన్నారు. రెండోది....... 2008 అక్టోబర్ నుండి ఉచిత విద్యుత్ కోసం ఇతర విధంగా అర్హులైన రైతులకు ఛార్జి విధించలేదన్నారు. రైతుల, ఇతర కేటగిరీలకు 20 పైసలు, 50 పైసలు, ఒక రూపాయిగా నిర్ణయించడమైందన్నారు. నిన్న కూడా కన్‌ఫ్యూజన్ వచ్చిది అధ్యక్షా, ఎవరైతే తత్కాల్ క్రింద ఛార్జీలు కట్టలేదో వాళ్లందరికీ డిస్‌కనెక్ట్ చేశారు. ఇవ్వాళ వాళ్లు రాష్ట్రమంతా ఆందోళన చేస్తున్నారు.

ఉ. 10.30

మేము అడుగుతున్నదేమంటే మంత్రిగారిని స్పష్టమైన రీతిలో సమాధానం చెప్పమనండి. ఒకవేళ ప్రభుత్వం తత్కాల్ క్రింద వసూలు చేయకపోతే 20 పైసలు, 50 పైసలు, ఒక రూపాయి ఎక్కడి నుంచి వసూలు చేస్తున్నారు? అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ రాష్ట్రంలో అమలులో వుంది. అందరూ సమానమే . మీరు ఈరోజు ప్రాజెక్టులు కడుతున్నారు, ఒక్కొక్క ప్రాజెక్టు క్రింద ఒక్కొక్క ఎకరాకు లక్ష రూపాయల చొప్పున ఖర్చు పెడుతున్నారు. ఈ హౌస్‌లో మనం గుర్తు పెట్టుకోవలసిందేమంటే, రైతులందరినీ సమానంగా చూడాలి. మెట్ట ప్రాంతాల రైతులకు అన్యాయం జరుగుతోంది. కరవు ప్రాంతాలలో డబ్బు వుండే వాళ్లు ముందుగానే కనెక్షన్స్ తీసుకున్నారు, డబ్బులు లేని వాళ్లు ఇప్పుడిప్పుడే ముందుకు వస్తున్నారు. అలాంటపుడు హెచ్.పి. కి వెయ్యి రూపాయలు వసూలు చేసి, యూనిట్‌కు 20 పైసలు, 50 పైసలు, ఒక రూపాయి ఎలా వసూలు చేస్తున్నారు?

MR. SPEAKER : Leader of the Opposition, are you on a protest?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మేము అడిగిన దానికి సమాధానం చెప్పిన తర్వాత ప్రొటెస్ట్ చేస్తాం .

మిస్టర్ స్పీకర్ : సమాధానం ఏమీ లేదు, Question is over.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఓ.కె., రైతులకు ఈరోజు ఉచితంగా కరెంటును ఇస్తామని ఈ ప్రభుత్వం చెప్పి, హెచ్.పి. కి వెయ్యి రూపాయల చొప్పున 3.71 లక్షల కనెక్షన్స్ తత్కాల్ క్రింద ఇచ్చి, యూనిట్‌కు 20 పైసలు, 50 పైసలు, ఒక రూపాయి వసూలు చేసే పరిస్థితికి వచ్చింది. ఏ రైతు కూడా రాష్ట్రంలో వ్యవసాయం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే వ్యవసాయం నష్టదాయకంగా వుంటే దాని పరిస్థితి ఇంకా దారుణంగా తయారైంది. అలాంటపుడు మీరు ఈ విధంగా వసూలు చేయడం కరెక్ట్ కాదు. మేము పదేపదే అడిగినా మంత్రిగారు దాని మీద క్లారిటీ ఇవ్వలేకపోతున్నారు. రాష్ట్రమంతటా చూస్తే, తత్కాల్ విషయంలో క్లారిటీ లేకుండా అక్కడక్కడ కనెక్షన్స్ తొలగించడంతో రైతులు ఆందోళన చేసే పరిస్థితి వచ్చింది. బకాయిలు రూ.24కోట్లున్నాయి. దీని విషయం చెప్పమంటే మంత్రిగారు చెప్పే పరిస్థితిలో లేరు. ఏడు నుంచి తొమ్మిది గంటల పాటు వ్యవసాయానికి కరెంటును ఇస్తామని చెప్పి ఈరోజు కనీసం నాలుగైదు గంటలు కూడా ఇవ్వలేకపోతున్నారు. రాష్ట్రమంతటా ఆందోళన వుంది. డిస్ట్రిబ్యూషన్‌కు చాలా పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెడుతున్నామన్నారు. వ్యవసాయ పంపుసెట్ల దగ్గర ఎక్కడ చూసినా లైన్స్ పొలాల్లో వుండే పరిస్థితి వుంది. దాని మూలంగా రాష్ట్రంలో ఇప్పటివరకు 2500 మంది రైతులు విద్యుత్ షాక్‌కు గురై చనిపోయిన పరిస్థితి వుంది. రైతులకు చాలా అన్యాయం జరుగుతోంది. విద్యుత్ శాఖ అస్తవ్యస్తంగా తయారైంది. కరెంటును అదనంగా ఉత్పత్తి చేయలేకపోతున్నారు. మేము అడిగిన విషయాలకు సరైన సమాధానం చెప్పకుండా, రైతులకు నష్టం కలిగే విధంగా వీళ్లు వ్యవహరిస్తున్నారు, దీనికి నిరసనగా మేము తెలుగుదేశం పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం .

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

MR. SPEAKER : Minister garu, do you want to clarify anything?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సార్, నేను ఇంత వివరంగా అడిగిన ప్రశ్నలకే గాకుండా, వాటికి తోడుగా మిగతా విషయాలకు సంబంధించిన సమాచారం కూడా కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు

చేస్తున్న విషయాలు చెప్పాను. గౌరవ ప్రతిపక్షనాయకులు మిమ్ములను కూడా అడిగారు – నేను (మంత్రి) చెప్పింది మీకైనా అర్థమైందా? అని . అంటే తనకు తెలియకపోయినా ఇతరులకు తెలిసిందేమోనని అడిగే పరిస్థితి రావడం దురదృష్టకరం . బురద చల్లి బయటకు వెళ్లిపోయారు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్న మహానుభావుడు తత్కాల్ కు సంబంధించి ఇచ్చిన సంతృప్తికరమైన, సంపూర్ణమైన సమాధానాలు విని కూడా రాజకీయ కోణంలో బురద చల్లడానికి మాత్రమే ఈ కార్యక్రమం చేసి పోతున్నారు. ప్రశ్న ఏమిటి, సమాధానం ఏమిటి? నా సమాధానంలో – విద్యుత్‌శాఖ చేసిన కార్యక్రమాలు, తీరుతెన్నులను చెప్పిన విషయాన్ని గుర్తెరగకుండా రాజకీయ ఆరోపణలు చేసి పోవడం మంచిది కాదని హితవు పలుకుతున్నాను అధ్యక్షా ! ఎంత తప్పుడు సమాచారంతో నిరసన తెలియజేశారంటే ... తత్కాల్ క్రింద మీరు ఛార్జీలు వసూలు చేస్తున్నారు ....

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్‌గారూ, " తప్పుడు'' సమాచారంతో అని కాదు, " సత్యదూరమైన " సమాచారంతో అని అనండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మీరు ఏమన్నా అర్థం మాత్రం ఒకటే సార్.

MR. SPEAKER : In the House, we should not use certain words. As a Minister, you should be more restraint.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : థ్యాంక్యూ సార్. సత్యదూరమైన విషయాలు చట్టసభలలో చెప్పి నిరసనలు తెలియజేసే వారికి నేను ఏమి సమాధానం చెప్పాలి సార్? నాకు బాధగా వుంది. పనులు మంచిగా చేసినప్పటికీ అసత్యాలు, సత్యదూరమైన విషయాలతో ఆరోపణలు చేయడం మంచిది కాదని చెబుతున్నాను.

(ఈదశలో ట్రెజరీ బెంచెస్‌లో వున్న సభ్యులు – షేమ్ షేమ్ అని గట్టిగా నినదించారు. )

ఇక రెండో విషయం categorization. నేను మొదలే చెప్పాను. 2008 నుంచి తత్కాల్ కనెక్షన్స్‌కు కూడా ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఉచిత విద్యుత్ ఇస్తూనే ఉన్నాం . 2008 వరకు తత్కాల్ కనెక్షన్స్‌కు అయిన రూ. 23 కోట్ల ఖర్చులో ఒక్క నయాపైసా కూడా రైతులు చెల్లించలేదు. ప్రభుత్వం నిర్బందంగా వసూలు చేయలేదనే విషయాన్ని మరచిపోయి, సత్యదూరంగా వేరే రకంగా మాట్లాడి నిరసన వ్యక్తం చేసినందుకు నేను కూడా నిరసన తెలియజేసే పరిస్థితి వచ్చింది. ఇక పోతే మెట్టప్రాంతాల వారికి ఇవ్వడం లేదనే మాటన్నారు. ఈ వ్యవసాయం బాధగా వుందని అంటున్నారు. తాను అధికారంలో వున్నపుడు వ్యవసాయం దండగ అన్నారు, ఇప్పుడేమో వ్యవసాయం బాధగా వుందటున్నారు. బషీర్‌బాగ్ కాల్పులు ఒకసారి గుర్తు చేసుకుంటే .... నేను ఏదో చెప్పడం లేదని నిరసన వ్యక్తం చేస్తున్నారు. నేను చేస్తున్న మంచి పనులను వక్రీకరించి చెబుతున్నపుడు నామాటగా నేను కూడా చెప్పవలసిన అవసరం వుంది సార్. వాళ్లు అధికారంలో వున్న పది సంవత్సరాలలో కరెంటు ఛార్జీలు పెంచి, రైతుల మీద మోయలేని భారం మోపారు. అటువంటి సందర్భంలో మేము రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు సంబంధించి వున్న రూ. 1200కోట్ల విద్యుత్ బకాయిలను మాఫీ చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానికి వుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదున్నర సంవత్సరాలలో 9.1 శాతం విద్యుత్

ఛార్జీలను ఇతర రంగాలకు తగ్గించి, దేశంలోనే అత్యంత తక్కువ టారిఫ్‌తో విద్యుత్ సరఫరా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. 2003-04 లెక్కలు తీసుకుంటే అప్పుడు కరెంటు సరఫరా 12వేల మెగావాట్లు వుంటే, 27వేల వ్యవసాయం పంపుసెట్లకు కరెంటు ఇచ్చారు . కానీ మేము 16వేల మెగావాట్ల విద్యుత్‌ను వ్యవసాయానికి ఉచితంగా ఇచ్చి, డిస్ట్రిబ్యూషన్‌కు, ట్రాన్స్‌ఫార్మర్స్, సబ్‌స్టేషన్స్‌కు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వ్యవసాయ రంగానికి ఇచ్చిన ఊతములను పరిగణలోకి తీసుకోకపోవడం దురదృష్టకరం . ఈ రాష్ట్ర శాసనసభ చరిత్రలో సత్యదూరమైన విషయాలు చెప్పి నిరసన తెలియజేయడం గర్హనీయం, ఖండించదగ్గ విషయమని చెబుతున్నాను.

ప్రశ్న నెం.64(1323)(కొనసాగింపు)

శ్రీ డి. సుధీర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, మొదటి రెండు ప్రశ్నలకు లేదండీ అని, మూడో ప్రశ్నకు – ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పారు. నేను అడిగిన ప్రశ్న ఏమంటే – హైదరాబాదులోని మలక్‌పేట సాయికృప వ్యవసాయ మార్కెటు వద్ద, రాష్ట్రంలోని వివిధ ఇతర నివాస ప్రాంతాలలో హోల్‌సేల్ వ్యాపారస్తులు బాణసంచా వ్యాపారం చేస్తున్న విషయం వాస్తవమా, అని అడగడం జరిగింది. ఈరోజు సాయికృప మార్కెటులో – క్రింద షాపులు, పైన రెసిడెన్షియల్ కాంప్లెక్స్ వున్న మాట వాస్తవమా కాదా మంత్రిగారు ఈ సభాముఖంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. దిల్‌షుక్‌నగర్‌లో గానీ, వనస్థలిపురంలోగానీ, స్టేట్‌బ్యాంక్ కాలనీలో ఉన్నటువంటి బాణసంచా దుకాణాలకు సంబంధించి – ఒక దుకాణానికి మరొక దుకాణానికి మధ్య ఏమాత్రం గ్యాప్ లేకుండా వాటిని నిర్వహిస్తున్న మాట వాస్తవమా? అటువంటి పరిస్థితుల్లో అక్కడ అగ్నిప్రమాదం జరిగితే, అక్కడికి రావడానికి అగ్నిమాపక సిబ్బంది దరిదాపుల్లో లేరు. మాకు హయత్‌నగర్‌లో ఒక అగ్నిమాపక కేంద్రం వుంది. అక్కడ ఫైర్ ఇంజిన్ dilapidated condition లో టైర్లు కూడా లేకుండా పడి వున్న విషయం వాస్తవమా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, మలక్‌పేటలో సాయికృప వ్యవసాయ మార్కెటు వద్ద బాణసంచా దుకాణాలు లైసెన్స్ తీసుకుని నడిపిస్తున్నారు. అందుకే – లైసెన్స్ లేకుండా అక్రమంగా నడుపుతున్న విషయం వాస్తవమేనా, అని అడిగితే లేదండీ అని సమాధానం చెప్పడం జరిగింది. ప్రత్యేకంగా గౌరవ సభ్యులు ఈ మలక్‌పేటలో గల సాయికృప మార్కెటులో వున్న బాణసంచా దుకాణాల గురించి అడగడం జరిగింది. రెసిడెన్షియల్ ఏరియాలో ఈ దుకాణాలు వున్నాయి కాబట్టి వాటిని అక్కడి నుంచి షిఫ్ట్ చేయాలని పోలీసు అధికారులు దుకాణదారులను ఆదేశిస్తే వాళ్లు హైకోర్టుకెళ్లడం జరిగింది. సాయికృప అపార్టుమెంటులో వున్న సాయిఓం క్రాకర్స్ మార్ట్ వాళ్లు హైకోర్టులో ఒక రిట్ పిటిషన్‌ను వేశారు. ఆ దుకాణాలను ఆ వ్యాపార ప్రాంగణంలో నుంచి బదిలీ చేయమని గానీ, షిఫ్ట్ చేయమని గానీ వాళ్ల మీద ఒత్తిడి తేవద్దని పోలీసు కమిషనర్‌ను రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. అదే ఆర్డర్‌లో గౌరవ హైకోర్టు మరొక విషయాన్ని కూడా మెన్షన్ చేయడం జరిగింది. అదేమిటంటే –లైసెన్స్ రెన్యువల్ చేసే సమయంలో గానీ, కొత్తగా మంజూరు చేసే

సమయంలో గానీ ఏవైనా అభ్యంతరాలుంటే, మీరు ఆ అభ్యంతరాలను లైసెన్స్ మంజూరు చేసే అధికారులకు తెలిపి లైసెన్స్ రద్దు అయ్యే విధంగా చర్యలు తీసుకోమని హైకోర్టు చెప్పడం జరిగింది. Explosive Substances Act ప్రకారం 50 కేజీల వరకు మాత్రమే జిల్లా కలెక్టర్లు లైసెన్స్‌లు ఇస్తారు. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదు లాంటి ప్రాంతాలలో మాత్రం పోలీసు కమిషనర్‌కే ఈ లైసెన్స్ మంజూరు చేసే అధికారం వుంది. 50 కేజీల కన్నా ఎక్కువ వున్న వాటికి Chief Controller of Explosives లైసెన్సులు మంజూరు చేస్తారు. మలక్‌పేట విషయంతోబాటుగా రెసిడెన్షియల్ ఏరియాలలో ఎక్కడెక్కడ ఇవి వున్నాయో చూసి ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేయమని చెప్పడం జరిగింది. మలక్‌పేట సాయిక్రుప మార్కెటులో వున్న బాణసంచా దుకాణాలకు మార్చి 31 వరకు పర్మిషన్/లైసెన్స్ వుంది. రెన్యువల్ చేసే టైములో అక్కడ వున్న అభ్యంతరాలను దృష్టిలో పెట్టుకుని వాటి లైసెన్స్‌లను రద్దు చేయడానికి సిఫారసు చేయడం జరుగుతుంది.

ఉ.10.40

## రాజంపేటలో ఇండోర్ స్టేడియం

ప్రశ్న నెం.65(1393)

MR. SPEAKER: Question No.65(1393) is postponed at the request of the Member.

## అధిక ధరలకు ఇసుక అమ్మకం

**ప్రశన నెం.66(1507)**

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి(కొడంగల్):పోస్ట్‌పోన్ చేయండి సర్.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ : మాకు కూడా అవకాశం ఇవ్వండి సర్.

మిస్టర్ స్పీకర్: డు యు వాంట్ టు పోస్ట్‌పోన్ ఇట్?

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: యస్ సర్.

§

MR. SPEAKER: Question No. 66(1507) is postponed at the request of the Member.

## నక్రెకల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కాళాశాలలో మౌలిక సదుపాయాలు

ప్రశ్న నెం .67(1307)

శ్రీ చిరుమర్తి లింగయ్య (నక్రెకల్ )– గౌరవనీయులైన ఉన్నత విద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. నకిరెకల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భవనం, లెక్చరర్లు, మౌలిక సదుపాయాల కొరత కారణంగా విద్యార్థులంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయం ప్రభుత్వ దృష్టికి తేబడిందా;

ఆ. అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఉన్నత విద్యాశాఖామాత్యులు (శ్రీ డి.శ్రీధర్‌బాబు):**

అ. అవునండీ.

ఆ. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరెకల్ 2009-10 అకడమిక్ ఇయర్‌లో ప్రారంభం చేసుకున్నాము. దానిలో భాగంగా కాంట్రాక్ట్ ఫ్యాకల్టీని రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది. అక్కడ పర్మినెంట్ బిల్డింగ్స్ చేపట్టడానికి ప్రభుత్వ భూమిని ఎంపిక చేయాలని ఆలోచన చేసి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించడం జరిగింది. దానికి సంబంధించిన రిపోర్టు పూర్తి స్థాయిలో రాలేదు. అందుకని ఇం కా ప్రాసెస్ చేయలేకపోయాము. వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో నాబార్డ్ నిధులతో 2010-11 సంవత్సరంలో కొత్తగా మంజూరైన ప్రతి డిగ్రీ కళాశాలకు బిల్డింగ్ నిర్మాణానికి, ల్యాబ్స్ నిర్మాణానికి, లైబ్రరీ కన్‌స్ట్రక్షన్సుకు నిధులు కేటాయింపు చేసే ప్రొవిజన్ పెట్టుకున్నాము. నకిరెకల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజికి ఈ సంవత్సరం బడ్జెట్‌లో నిధులు కేటాయింపు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ చిరుమర్తి లింగయ్యః అధ్యక్షా, నా నకిరెకల్ నియోజక వర్గంలో గత సంవత్సరంలో రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో డిగ్రీ కళాశాల మంజూరు చేయడం జరిగింది. దానిని ఈ సంవత్సరం నుండి రన్ చేస్తున్నాము. దానికి మౌలిక సదుపాయాలు లేవు. బిల్డింగ్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నాము. మంత్రిగారు చేస్తామని అన్నారు. ఆ కాలేజీకి ఎస్‌సి, ఎస్‌టి, బిసి మరియు పేద విద్యార్థులు ఎక్కువగా వచ్చారు. హైస్కూలులోనే ఈవినింగ్ టైమ్‌లో నడపడం జరుగుతుంది. విద్యార్థులకు చాలా ఇబ్బంది అవుతుంది. బిల్డింగ్ మంజూరు చేసి, సరైన స్టాఫ్‌ను ఇప్పించాలని కోరుతున్నాను. బిల్డింగ్ ఉంటే పేద విద్యార్థులు రావడానికి అవకాశం ఉంటుంది. పేద విద్యార్థులు కార్పోరేట్ కళాశాలల్లో చదవలేని పరిస్థితి కాబట్టి ఆ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ పరంగా కళాశాలలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః గౌరవ సభ్యులు చెప్పినట్లుగా శాంక్షన్ చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కొన్ని ఇబ్బందులున్నాయి. అక్కడ వసతుల విషయంలో, లెక్చరర్స్ విషయంలో బేసిక్ అమినిటీస్ విషయంలో ఇబ్బందులున్నాయి. వాటిని అధిగమించడానికి ప్రణాళికాబద్ధమైన హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నాము. కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపల్ నియామకానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి రోశయ్యగారు ప్రత్యేకమైన చొరవ తీసుకొని 65 కొత్త ప్రిన్సిపల్ పోస్టులను శాంక్షన్ చేయించడం జరిగింది. నకిరెకల్‌కు సంబ ంధించి డిపిసి నిర్వహించి ప్రిన్సిపల్‌ను నియమించడం జరుగుతుంది. ఆ కళాశాలలో విద్యా ప్రమాణాలు పెంచడానికి, విద్యార్థుల సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొని తగువిధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## నాబార్డు ఆధ్వర్యంలో త్రాగునీటి ట్యాంకులు, పైపులైన్లు

ప్రశ్న నెం . 68 (1469)

సర్వశ్రీ కె.వెంకట్ రామిరెడ్డి(ధర్మవరం), ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు రూరల్), ఎం .శ్రీధర కృష్ణా రెడ్డి(నెల్లూరు సిటీ), జి.రవికుమార్(అద్దంకి), ఎం .మహీధర్ రెడ్డి(కందుకూరు), ఎం .చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి)– గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. నాబార్డు క్రింద త్రాగునీటి చెరువుల, పైపులైన్ల పనులు నాసిరకంగా ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఈ పథకం క్రింద అట్టి పనులు ఉపయోగంలో లేవన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;

ఇ. అయితే, సంబంధించిన అధికారులపై తీసుకున్న చర్యలేమిటి?

**గ్రామీణ నీటి సరఫరా శాఖామాత్యులు ( శ్రీ పి. విశ్వరూప్ ):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, ఒక్కొక్క దగ్గర నీళ్లు లేని చోట వాటర్ ట్యాంక్సు నిలువెత్తు కట్టడాలున్నాయి. నీళ్లు లేకపోవడం వల్ల పైప్‌లైన్స్ కొన్ని చిల్లులు పడుతున్నాయి. విద్యుత్ కనెక్షన్సు లేని పరిస్థితులున్నాయి. కాని మంత్రిగారు సమాధానంలో నాసిరకంగా లేవని చెప్పారు. గూడూరు డివిజన్‌లో చిల్లకూరు మండలంలో రామిరెడ్డిపాలెం, అన్నంబాక , సంగం మండలంలో వంగల్లులో రూ.14 లక్షలతో కడుతున్నాము. మనబోలు మండలంలో వెంకన్న పాలెం, మడమ నూరు, చెరుకుముడిలో రూ.30 లక్షలతో నిర్మాణాలలో ఉన్నాయి. ఆత్మకూరు నియోజక వర్గంలో మర్రిపాడులో రూ.20లక్షలతో ట్యాంక్ కట్టాము. వాకాడు మండలంలో రూ.7 కోట్లతో ఇవన్నీ నిర్మాణం చేశాము. పైప్‌లైన్స్ , ట్యాంక్స్ మొదలైనవన్నీ చేశాము. కాని థర్డ్ పార్టీ.............

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః ప్రశ్న అడుగుతున్నారా? జవాబు చెబుతున్నారా?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః కన్‌ఫ్యూజ్ అవుతాను. డిస్టర్బ్ చేయవద్దు.

MR. SPEAKER: You are a Senior Member. You will not get confused.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః సర్ లేస్తేనే దడ పుడుతుంది. స్పీకర్‌గారు అంటే భయం అనుకోండి, భక్తి అనుకోండి.

వాకాడు మండలంలో ట్యాంక్సు, పైప్‌లైన్స్‌కు సంబంధించి థర్డ్‌పార్టీవారు అబ్జక్షన్ చేశారు. వాటి మీద ఎంక్వైరీ చేయండి. అల్లూరులో రూ.5 కోట్లతో మొదలు పెట్టినవి అర్థాంతరంగా ఆగిపోయాయి. ఉదయగిరిలో రూ.5 కోట్లతో మొదలు పెట్టారు. కాని పూర్తి కాలేదు. కొత్తూరులో రూ.5 కోట్లతో మంత్రిగారు శాంక్షన్ చేశారు. అది ఇప్పటికి కూడా స్టార్ట్ కాలేదు. నెల్లూరు రూరల్ మండలంలో నెల్లూరుకు ఆనుకుని ఉన్న

బుజిబుజి నెల్లూరులో జనసాంద్రత ఎక్కువగా ఉంటుంది. దానికి సంబంధించి రూ.6 కోట్లతో ప్రతిపాదనలు మీ వద్దకు పంపించాము. దానిని శాంక్షన్ చేయమని కోరుతున్నాము. అలాగే నెల్లూరు చుట్టూ ఉండే నియోజక వర్గానికి రూరల్ మండలం టౌన్‌కు దగ్గరగా ఉండడం వల్ల జనాభా పెరిగారు.

ఉ 10.50

ఆ ప్రాంతాలు మాత్రం ఇంకా అభివృద్ధి చెందలేదు. దాదాపు 11 వాటర్ ట్యాంకులు కావాలి, అవి శాంక్షన్ చేసే అవకాశం వుందా? అదే విధంగా ఇప్పటిదాకా 3 కోట్ల రూపాయలకు నెల్లూరు రూరల్ మండలానికి గౌరవ మంత్రిగారు శాంక్షన్ ఇచ్చారు. వాటి ద్వారా పొత్తూరు, ఓగురపాడు, సౌతురాజు పాలెంలో ట్యాంకులు నిర్మించి నీళ్లు ఇస్తున్నాము. దానికి వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. కొత్తవేల్లిటి, మలిమూడి, సజ్జాపురం, వావిలేటిపాడు, సౌతుమొడ్డిరం, పెనుబర్తి లకు కూడా త్రాగునీరు ఇచ్చేటటువంటి అవకాశం వుందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. దయుంచి వాటన్నింటికీ శాంక్షన్‌లు ఇస్తే నీటి కొరత లేకుండా సుఖంగా వుంటాము సర్.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవసభ్యులు నాబార్డ్ నిధులతో నాసి రకం పనులు చేపట్టారని ప్రశ్నించారు. నెల్లూరు జిల్లాలో గానీ, రాష్ట్రంలో గానీ నాబార్డ్ నిధులతో జరిగినటువంటి పనులు ఎప్పుడూ కూడా నాసిరకంగా జరగవు. నెల్లూరు జిల్లాలో కూడా ఎక్కడా కూడా నాసి రకం పనులు జరగలేదనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ఉదాహరణకు 50 లక్షల రూపాయలకు లోపు పనులకు రాండమ్ చెక్ జరుగుతుంది. 50 లక్షల రూపాయలకు పైబడిన వర్క్‌లకు రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్ గానీ, ఆర్‌డబ్ల్యుయస్ శాఖ విజిలెన్స్ వారు గానీ, నాబార్డ్ అధికారులు గానీ ఈ మూడూ క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత, వాళ్లు రిపోర్టు చేసిన తరువాత, వాళ్లు కామెంట్ చేసిన తరువాత మాత్రమే ఈ పనులకు బిల్లులు చెల్లించడం జరుగుతుంది. కాబట్టి నాబార్డ్ నిధుల ద్వారా జరిగిన పనులలో ఎక్కడ కూడా నాణ్యాతా లోపాలు గానీ, ఏ విధమైనటువంటి ప్రమాణాలకు తక్కువగా జరగలేదనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు కొన్ని,కొన్ని ప్రాజెక్టులలో విద్యుత్ కనెక్షన్‌ల ద్వారా గానీ, అదే విధంగా ఓహెచ్‌ఆర్‌సి నిర్మించి పైప్‌లైన్ లేకపోవడం వల్ల గానీ, చిన్న చిన్న లోపాల వల్ల ప్రజలకు మంచినీరు అందలేదన్న విషయాన్ని గౌరవసభ్యులు మా దృష్టికి తీసుకువచ్చారు. దాని కోసం ప్రతి జిల్లాకు ఈ క్రిటికల్ గ్యాప్ కోసం మేము నిధులను జిల్లా కలెక్టర్ల దగ్గర పెట్టడం జరిగింది. కాబట్టి దాని ద్వారా ఈ క్రిటికల్ గ్యాప్స్ అన్నీ కూడా పూర్తిచేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు కొవ్వూరు స్కీం గురించి చెప్పారు. ఈ స్కీం 2007వ సంవత్సరంలో ఇది నాబార్డ్ ద్వారా శాంక్షన్ అయిన విషయం వాస్తవం. కానీ ఈ స్కీం 3.3.2008న మాత్రమే టెక్నికల్ శాంక్షన్ జరిగింది. మార్చి, 2008న టెక్నికల్ శాంక్షన్ జరిగితే ఇప్పటి వరకూ ఆల్‌రెడీ 97 శాతం పనులు పూర్తయ్యాయి. మార్చి 31, 2010 కల్లా కొవ్వూరు స్కీంను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా వాకాడు స్కీం గురించి చెప్పారు. ఈ వాకాడు స్కీం నాబార్డ్ కాదు. 12వ ఫైనాన్స్ నిధుల ద్వారా ఈ వాకాడు స్కీం పనులు జరుగుతున్నాయి. ఇక్కడ ప్రాబ్లం ఏమంటే ఈ పని కూడా ఆల్‌మోస్ట్ పూర్తయితే 47 గ్రామాలకు మంచి నీరు ఇస్తారు. ఈ పని పూర్తయ్యి కాలువ ప్రాంతాలలో ఇప్పటికే 13 గ్రామాలకు నీరు ఇస్తున్నాము. మిగిలిన పనులు పూర్తయిన వెంటనే మూడు నెలల లోపల ఈ ప్రాజెక్టు కూడా పూర్తవుతుంది. అదే విధంగా అల్లూరు ప్రాజెక్టు గురించి చెప్పారు. అల్లూరు ప్రాజెక్టు ఏమంటే సౌత్ వచ్చేసి మైనర్ ఇరిగేషన్

ట్యాంక్ తీసుకున్నాము. అక్కడి రైతులు మైనర్ ఇరిగేషన్ ట్యాంక్‌ను రైతులు ప్రతి ఏటా కూడా రెండు క్రాప్‌లు వేసుకుంటున్నారు. రైతులు ఒక క్రాప్‌కు హాలిడే ప్రకటిస్తే తప్ప ఈ మైనర్ ఇరిగేషన్ ట్యాంకును ఒక సంవత్సరం ఆపివేసి ఆ పనులన్నీ పూర్తి చేయాలి. దాని గురించి ఈ స్కీం ఆలస్యం అవుతుంది. ఈ సంవత్సరం డిశెంబరు కల్లా ఈ స్కీం పూర్తి చేసి దీన్ని కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాము. ఉదయగిరి గురించి చెప్పారు. ఈ స్కీములన్నీ కూడా 90 శాతం పైన పూర్తయ్యాయి. డిశెంబరు లోపు తప్పనిసరిగా గౌరవసభ్యులు చెప్పిన పనులన్నీ పూర్తి చేస్తాము. కొత్త ప్రాజెక్టుల గురించి అడిగారు. ఆల్‌రెడీ మేము నెల్లూరు జిల్లాకు 40 కోట్ల రూపాయల వరకూ నిధులు ఇవ్వడం జరిగింది. ఇంకా ఏదైనా డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి నిధులు అవసరముంటే తప్పనిసరిగా ఇస్తాము. అదే విధంగా రూరల్ మండలానికి కూడా నిధులు ఇవ్వడం జరిగింది. తప్పనిసరిగా తొందరలోనే ఆ నిధులన్నీ కూడా వినియోగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాము.

ప్రశ్న నెం.69(1472)
ప్రశ్న నెం.70(1448)

MR. SPEAKER : Question No.69(1472) is postponed at the request of the Member.

Question No.70(1448) is postponed at the request of the Member.

జీరో అవర్

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు గ్రేటర్ హైదరాబాదులో సుమారు 80 లక్షల మంది ప్రజలు నివశిస్తున్నారు. కానీ ఇక్కడ వేసవి వల్ల తీవ్రమైనటువంటి మంచి నీటి ఎద్దడి ఏర్పడుతుంది. ఈ రోజున హైదరాబాదుకు మంచినీటిని తీసుకువచ్చే విషయంలో కృష్ణా 3వ దశ చేపట్టాలని గతంలో కూడా అనేకసార్లు కోరడం జరిగింది. మొదటి దశ, రెండవ దశ పూర్తయింది. మూడవ దశకు సంబంధించినటువంటి పైప్‌లైన్‌లకు సంబంధించిన సర్వే పూర్తయింది. కాబట్టి హైదరాబాద్ ప్రజల మంచినీటి సౌకర్యం కోసం 3వ దశ పూర్తి చేయాలని కోరుతున్నాను. గోదావరి నుండి తీసుకురావలసిన జలాలకు సంబంధించిన పనులు 2008-09, 2009-10, 2010-11 ఈ మూడు సంవత్సరాలలో పూర్తిచేస్తామని స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు ఇదే శాసన సభలో హామీ ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి ఇంతవరకూ నిధులు కేటాయించడం జరగలేదు. మూడవ సంవత్సరం కూడా పూర్తవుతుంది. గోదావరి జలాలు హైదరాబాదుకు తీసుకురావలసిన అవసరం వుంది. దానికి కొంత లేటవుతుంది. నిధులు ఎక్కువ అవుతాయి. 3,300 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. సుమారు 600 నుండి 700 కోట్ల రూపాయల చొప్పున ఈ రోజున కృష్ణా నుండి మూడవ దశ నిర్మాణం చేపట్టినట్లయితే ఈ రోజున హైదరాబాదుకే కాదు, హైదరాబాదు చుట్టుప్రక్కల గ్రామాలకు కూడా హైదరాబాదు మెట్రో వాటర్ నుండి నీళ్లు ఇస్తాము. ఈ రోజున హైదరాబాదు మెట్రో వాటర్ నిధులు లేక అనేక

ఇబ్బందులకు గురవుతుంది. హైదరాబాదుకు ప్రతి రోజూ సుమారు 5,6 లక్షల మంది వచ్చిపోయే వాళ్లున్నారు. కాబట్టి హైదరాబాదు ప్రజల యొక్క మంచినీటి ఎద్దడిని తీర్చడం కోసం కృష్ణా 3వ దశ చేపట్టడం, అదే విధంగా గోదావరికి సంబంధించిన నిధులు కేటాయింపు చేయవలసిందిగా మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు(న్యాయశాఖమంత్రి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసినటువంటి అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి. మల్లేష్(బెల్లంపల్లి): అధ్యక్షా, ఆంధ్రా బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఎ. తాజ్ గారు.....

MR. SPEAKER : No names please, బ్యాంకు అని చెప్పండి.

శ్రీ జి. మల్లేష్ : ఇవాళ సామాజిక వర్గాల ప్రజలు, ఇతర యన్ఐజిపిలలో పనిచేసే వాళ్లు, మహిళా గ్రూపులు, అసంఖ్యాకమైనటువంటి శ్రమ జీవులు ప్రతి రోజూ బ్యాంకులతో ట్రాన్సాక్షన్స్ చేసుకొనేటటువంటి పరిస్థితి వచ్చింది. అయితే ఆంధ్రా బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈ పథకాలను వమ్ముచేసే ఉద్దేశ్యంతో ఒక సర్క్యులర్‌ను జారీచేసి అణగారినటువంటి వాళ్లు బ్యాంకులకు రావద్దని ఒక సర్క్యులర్‌ను ఇష్యూ చేయడం జరిగింది. భారతదేశంలోని సామాజిక వర్గాలకు ఈ సంక్షేమ పథకాలను మేము బ్యాంకుల ద్వారా అమలు చేస్తామని చెప్పినటువంటి ప్రభుత్వ విధానానికి ఇది విరుద్ధం. గౌరవనీయులైన రాష్ట్రపతి నిన్న ప్రసంగం చేశారు. సామాన్య ప్రజలను ఇది చేసేటటువంటి పద్ధతిలో మాట్లాడారు. మరి నిన్ననే ఈ సర్క్యులర్ జారీ చేయడం వల్ల సామాజిక వర్గాల ప్రజలకు, ఈ సంస్థలకు చాలా నష్టం వచ్చే పరిస్థితి వుంది. సామాన్య ప్రజలను అవమాన పరిచే మాదిరిగా సర్క్యులర్ జారీ చేసినటువంటి దానిపైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. దీనిపైన ప్రభుత్వం స్పందించాలి.

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసినటువంటి అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**جناب احمد بن عبداللہ بلعلہ**: اسپیکر صاحب! عیدِ میلا دالنبی،پیغمبر اسلام،حضرت محمدﷺ کی تاریخ پیدائش جوہر سال 12 ربیع الاول کو منائی جاتی ہے،اس سال 27 فروری،2010ء کومنائی جارہی ہے،جس کے لئےصرف دوروز باقی ہیں۔ اس سلسہ میں ہماری پارٹی کی طرف سےتمام ایم۔ایل۔ایز۔ نے بلدیہ،آبرسانی وغیرہ تمام متعلقہ محکمہ جات میں نمائندگی کرتے ہوئےمختلف کاموں کے لئے کئی letters دئے ہیں،کیونکہ کئی مقامات پرمختلف کام ابھی باقی ہے۔ اس روزمختلف مقامات سے ہزاروں لوگ جلوس نکالتے ہیں ،لہذا جلوس کی ان سڑکوں پر صاف صفائی کا انتظام ہونا چاہئے۔ کئی مقامات پر sewerage کا مسئلہ ہے۔ جہاں کہیں بھی debris پڑے ہوئے ہیں،لوگ اس بارے میں مسلسل نمائندگی کررہے ہیں،لیکن وہ debris ابھی تک صاف نہیں کی گئیں۔ اسی طرح لائٹس کاانتظام بھی ناقص ہے۔ 27 تاریخ کومیلادالنبی کے لئےصرف دوروزباقی ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کرتاہوں کہ sanitation والوں کے ذریعہ جلد سے جلد یہ تمام debris صاف کروائی جائیں،اورلائٹس کامناسب انتظام کیاجائے۔ اسی طرح سےجلوس کے راستوں پراور جہاں جہاں functions ہوتے ہیں،وہاں اضافی لائٹس کابھی انتظام کیاجائے ۔ اس دن شہر کےمختلف مقامات پر،اورخصوصاًپرانے شہر میں پکوان کاخاص طور پر بڑاانتظام کیاجاتا ہے۔ تو اسپیکر صاحب! میں آپ کے ذریعہ کہناچاہوں گا کہ اس موقع پر sanitation کاخاص خیال رکھاجائے ،اور جہاں جہاں پکوان ہوتا ہے،ان سب مقامات پر پانی بھی فراہم کیاجائے،کیوں کہ یہ مسلمانوں کے لئے بڑاہی باعثِ برکت دن ہوتا ہے۔ تو اسپیکر صاحب! میں آپ کے ذریعہ کہوں گا کہ ان امور پر خاص توجہ دی جائے،مکمل صفائی اوراضافی لائٹس لگانے کاخاص انتظام کیاجائے۔ شکریہ۔

శ్రీమతి పి. సబిత : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. అధికారులను ఆదేశించి ఇమ్మెడియట్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.11.00

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలోని 30,561 సెకెండరీ గ్రేడ్ టీచర్స్‌కి సంబంధించిన సమస్య ఇది. 2008 డిసెంబర్ 6వ తేదీన జంబో డి.ఎస్.సి ద్వారా యాభై వేల మంది ఉపాధ్యాయులను నియమిస్తామని నోటిఫికేషన్‌ను విడుదల చేయడం జరిగింది. 2009 మే 29న పరీక్షలు కూడా రాయించారు తరువాత ఫలితాలను వెల్లడించడం జరిగింది. ఇరవై వేల మందిని మాత్రమే ప్రభుత్వం పి.ఈ.టిలుగా, భాషా పండితులుగా నియమించడం జరిగింది. 30,561 మంది జనం కటాఫ్ మార్క్స్ తెలియకపోవడం వల్ల, వాళ్లందరూ చాలా కాలంగా ప్రభుత్వ ఆఫీసులు చుట్టూ తిరుగుతున్నారు. 10.02.2010 నుండి నిరాహారదీక్ష చేస్తున్న సోమ వీరారెడ్డి నిమ్స్ హాస్పిటల్ జాయిన్ అయిన తరువాత మరణించాడు. ఇంకా చాలా మంది ఇబ్బందులలో ఉన్నారు. 30,561 మందికి సంబంధించిన సమస్య ఇది. ఉపాధ్యాయ పోస్టులు రాష్ట్రా వ్యాప్తంగా చాలా ఖాళీగా ఉన్నాయి. 52 వేల మందిని నియమిస్తామని మన ప్రభుత్వమే చెప్పింది. ఎందుకు నియమించలేదని అడుగుతున్నాను. వారందరూ నిన్న హైదరాబాదు వచ్చి ముఖ్యమంత్రి గారిని

కలిసి మొర పెట్టుకున్నారు. చనిపోయినటువంటి సోమ వీరారెడ్డి కుటుంబం పేద కుటుంబం కాబట్టి ఆ కుటుంబానికి కాంపెన్సేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో ఒక్క ఇష్యూ గురించి మాట్లాడండి. అయిదారు ఇష్యూస్ గురించి మాట్లాడితే చాలా కష్టం.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధింత మంత్రి వర్యుల ద్వారా వారికి ఆన్సర్ పంపించడం జరుగుతుంది.

డా.ఎన్. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, రాజ్యాంగం 243(i), 243(y) ప్రకారం ప్రతి అయిదు సంవత్సరాలకొకసారి రాష్ట్రంలో ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయాలి. జాతీయ స్థాయిలో ఏ విధంగా అయితే కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంబంధాల కోసం ఆర్థిక సంఘం ఉంటుందో, అదే రీతిన, అదే పద జాలంతో రాష్ట్రంలో కూడా రాజ్యాంగం ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేసింది. ప్రధానంగా దీని ఉద్దేశ్యాలు ఏమిటంటే ఒకటి, స్థానిక ప్రభుత్వాలకు ఏ విధమైన పనులను కేటాయించాలి, రెండవది, రాష్ట్రప్రభుత్వానికి వచ్చినటువంటి ఆదాయంలో స్థానిక ప్రభుత్వాల వాటా ఎంత, మూడవది, స్థానిక ప్రభుత్వాలకు విరాళాలు ఏ మేరకు ఇవ్వాలి, నాల్గవది, ఏ మేరకు స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయలి అనేవి.

అధ్యక్షా, ఈ విషయంలో రాష్ట్రంలో రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. 2004 సంవత్సరంలో మూడవ ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తే 2007 సంవత్సరానికల్లా నివేదికనిచ్చారు. ఇది 2010వ సంవత్సరం. ఇప్పటికి కూడా ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయలేదు. ఇది స్పష్టంగా రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది. రెండవది ఏమిటంటే, ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ఏ మాత్రం ఆర్థిక వ్యవహారాలలో, ఫెడరల్ వ్యవహారాలలో అనుభవం లేని వాళ్లను సభ్యులుగా వేస్తున్నారు. స్థానిక ప్రభుత్వాల గురించి తెలియని వారిని, ఏదో మనకు కావలసిన వాళ్లు కదా అనే ఉద్దేశ్యంతో వేసుకుంటున్నారు. నేను ఎవరి పైనా ఆరోపణలు చేయడం లేదు. జాతీయ స్థాయిలో ఆర్థిక సంఘంలో రంగరాజన్ గారు, కె.సి. పంత్ గారు, బ్రహ్మానంద రెడ్డి గారు వంటి అనుభవమైన పెద్దలు, నిపుణులు అధ్యక్షులుగా ఉన్నారు. దేశంలో ప్రామాణికమైన ఆర్థిక వేత్తలు సభ్యులుగా ఉన్నారు. ఆ ఆర్థిక సంఘం నివేదికలను నూటికి నూరు పాళ్లు కేంద్రప్రభుత్వం అమలు చేస్తుంది. ఉదాహరణకు మన రాష్ట్రానికి సంబంధించి ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 28,500 కోట్ల రూపాయలు కేంద్రం నుండి మన వాటాగా అంటే పన్నుల్లో వాటాగా కాని లేదా గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా వస్తుంది. అదే విధంగా రాష్ట్రం నుండి స్థానిక ప్రభుత్వాలకు వెళ్లాలి. ఈ అవగాహన ఉండడంలేదు. ఈ ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడం లేదు. ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు

చేసినప్పటికీ సభ్యులను నియమించడం లేదు. వారి నివేదికను అమలు చేయడం లేదు. దయచేసి రాజ్యాంగ ఉల్లంఘన కాకుండా చూడవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(భారీ పరిశ్రమలశాఖమంత్రి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తాను.

శ్రీ ఏ. రాంబాబు(గిద్దలూరు): అధ్యక్షా, తమరి ద్వారా ఈ హౌస్‌లో ఉన్న పెద్దలందరికీ, మిత్రులందరికీ నా నమస్కారాలు తెలియజేస్తున్నాను. నేను చెప్పేది విని, తప్పుంటే మన్నించవలసిందిగా కోరుతున్నాను. ఈ రాజ్యాంగం మనకిచ్చినటువంటి స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ కావచ్చు, వాక్ స్వాతంత్ర్యం కావొచ్చు , ఏదైనా కావొచ్చు దానిని అడ్డం పెట్టుకొని మనం ఎదుటి వారిని కించపరిచే విధంగా, ఎదుటి వాడికి మానసిక వేదన కలిగించే విధంగా ముందుకు వెళ్తున్నాము. ఇక్కడున్న ప్రతి ఒక్కరం కూడా సుమారు రెండు లక్షల ఓటర్లకు ప్రతినిధులుగా ఉన్నాము. వారి సమస్యలను తీర్చడం కోసం ఇక్కడికి రావడం జరిగింది. మనకు జరిగే అవమానాలు, కలిగే బాధలను ఎవరు తీరుస్తారు? గత రెండు రోజులగా ఈ టీవీ ఛానెల్స్ ద్వారా ప్రసారం అయిన దృశ్యాలు చూసినట్లయితే మనం సభ్య సమాజంలో, మన మనుగడకు కొద్దిగా ఇబ్బంది కలిగించే పరిస్థితి కనబడుతోంది. ఒక శాసనసభ్యుడిని పట్టుకొని రౌడీ ఎం.ఎల్.ఏ అని, గుండా ఎం.ఎల్.ఏ అని భూ బకాసురుడని అంటున్నారు.

MR. SPEAKER: Leave it there. This is a Zero Hour.

శ్రీ ఏ. రాంబాబు: సార్ సార్, దయచేసి వినండి.

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషం వినండి. ఎం.ఎల్.ఏగా మీకు హక్కులున్నాయి. ప్రివిలేజెస్ ఉన్నాయి. వాటిని ఉపాయోగించుకోండి.

శ్రీ ఏ. రాంబాబు: సార్, మా మనోవేదనను, బాధను అర్థం చేసుకోండి. ఈరోజు ఆ ఎం.ఎల్.ఏకి జరగవచ్చు, రేపు నాకు జరగవచ్చు, ఎల్లుండి ఇంకొకరికి జరగవచ్చు. మేము ఏదైనా తప్పు చేసినట్లయితే, ఈ ప్రభుత్వం లేదా అధికారులు చర్యలు తీసుకోవచ్చు. దానిని నేను కాదనడం లేదు. ఏ నిబంధనల ప్రకారం, ఏ తప్పుతో రౌడీ ఎం.ఎల్.ఏ అని, గూండా ఎం.ఎల్.ఏ అని ప్రశ్నిస్తున్నారు? వాళ్లకు ఏ విధంగా స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఉందో మాకు ఆ విధంగానే స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఉంది కదా. ఈరోజు జరుగుతున్నటువంటి ఉద్యమంలో ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అని కాకుండా ఉద్యమకారులందరూ మన ఇళ్ల పైన దాడులు చేసప్తున్నారు. ప్రజలకు వాళ్లను నిలబెట్టే హక్కు ఉంది, దానిని నేను కాదనడం లేదు. ఇళ్ల మీదకు వచ్చి కోడిగుడ్లు, టమోటాలతోపాటు బండలు వేస్తున్నారు. మనల్ని కన్న నేరానికి తల్లిదండ్రులు, కట్టుకున్న నేరానికి

భార్య బిడ్డలు కూడా ఈ అవమానం భరించాలా? వాళ్లకు మనోవేదన కలగదా, ఒక్క సారి ఆలోచించండి అధ్యక్షా. ప్రతి చిన్న కార్మికుడి దగ్గర నుండి ఉద్యోగస్తుడి వరకూ యూనియన్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. వాళ్లకు ఏదైనా అన్యాయం జరుగుతుంటే పోరాడుతున్నారు. కాని, మనం ఇక్కడ చేస్తున్న పని ఏమిటి? 2009 సంవత్సరం ఆగస్టు నెలలో నా నియోజకవర్గంలో, నాకు డాక్టర్ ద్వారా జరిగిన అవమానం గురించి తమ ద్వారా సభకు విన్నవించుకున్నాను, అందరికీ తెలియపరచుకున్నాను. కాని ఈరోజుకి కూడా ఆ డాక్టర్ పైన ఏ విధమైన చర్యా తీసుకోలే దు. మనం ఎవరికి చెప్పుకోవాలి. ప్రజా సమస్యలు తీర్చడానికి మనం ఇక్కడికి వచ్చాము. మన సమస్య ఎవరు తీరుస్తారు? ఈ మధ్య జరుగుతున్న కథనాలను గమనించినట్లయితే ఆ ఎం.ఎల్.ఏ గారితోబాటు, గతంలో ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన పెద్దలను మీడియా ద్వారా భ్రష్టు పట్టించడం ఎంతవరకూ సమంజసమో ఇక్కడున్న పెద్దలందరూ ఒకసారి ఆలోచించాలి. నా మనోవేదను అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. మనకు జరుగుతున్న అవమానాలకు సంబంధించి ఏ ప్రకారం ముందుకెళ్తే మనం వీటిని నివారించగలమో ఒకసారి ఆలోచించివలసిందిగా కోరుతున్నాను. మనం తప్పు చేసినట్లయితే చర్యలు తీసుకోమనండి దానిని నేను కాదనడం లేదు. తప్పు చేయకుండా ఈ విధంగా అవమానాలు పడటం, మన కుటుంబసభ్యులు, బంధువులు కూడా వేదన పడడం ఎంతవరకూ సమంజసమో ఆలోచించాలని మిత్రులను కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

ఉ.11.10

శ్రీ టి.జి.వెంకటేష్ (కర్నూలు): అధ్యక్షా, మీద్వారా ముఖ్యమంత్రిగారికి మా వినతి. గత నాలుగు సంవత్సరాలుగా ఎప్పుడూ లేని విధంగా వరదలు మా జిల్లాను ముట్టడించాయి. సునామీ వచ్చినపుడు కూడా సముద్రపు నీరు పది, పదిహేను నిమిషాలు ఉండి నీరు సముద్రంలోకి వాపసు పోవడం జరుగుతుంది. కానీ ఇటీవల మా జిల్లాలో వచ్చిన వరదలు మమ్ములను ముంచివేశాయి. రెండు, మూడు రోజులపాటు వరద నీరు పట్టణంలో ఉండిపోయింది. ప్రభుత్వం కొన్ని వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి కాపాడింది. ఆ సమయంలో ముఖ్యమంత్రిగారు సత్వరమే స్పందించి బాధితులకు కావలసిన సౌకర్యాలు కల్పించారు. అంటు రోగాలు రాకుండా చర్యలు తీసుకున్నారు. వరదల అనంతర కార్యక్రమాలు అనగా బాధితులకు ఇందిరమ్మ గృహాలు, వరద సహాయ పనులు మన పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం చక్కగా నిర్వహిస్తున్నది. అదే విధంగా వరద సహాయ కార్యక్రమాలను కర్నూలు జిల్లాలో కూడా వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. అదే విధంగా కర్నూలు నగరంలో నగర పాలక సంస్థ వసూలు చేసే పన్నును వసూలు చేయకుండా వారికి ఉపశమనం కలిగించి వరద బాధితులను ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వరదల తరువాత బాధితులకు రెండు నెలలు రేషన్ ఉచితంగా ఇచ్చారు. మరొక నెల రేషన్‌ను కూడా ఉచితంగా ఇవ్వాల్సిందిగా మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. వరదలలో ఇళ్లు కోల్పోయిన వారికి వెంటనే ఇళ్లు నిర్మించి అందించాలని, వాటిని కూడా ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

నాలుగు సంవత్సరాలుగా రాని వరదలు మొన్నటి వర్షాకాలంలో వచ్చాయి. మా ప్రాంతం కరవు ప్రాంతం. కరవుతో బాధలు పడుతున్నప్పుడు ఇంటి ముందు తిండికి కావలసిన నిత్యావసరాలను ఒక సంచిలో అందించవచ్చు. కానీ వరదలు వస్తే వాటినుంచి బయటపడే మార్గం మాకు లేదు. కృష్ణా జిల్లాలో వరదలనుంచి రక్షణగా నదికి రెండు వైపులా కరకట్టలు నిర్మించారు. అటువంటివి మా ప్రాంతంలో లేవు. కావున మా ప్రాంతంలో కూడా కరకట్టలు నిర్మించాలని కోరుతున్నాను. కర్నూలు పట్టణానికి వరదలు రాకుండా తగు చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబు : అధ్యక్షా, గౌరవసభ్యులు టి.జి.వెంకటేష్‌గారు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి వారికి జవాబు పంపించడం జరుగుతుంది.

శ్రీ జి.బాబూరావు (పాయకరావుపేట): ఇందిరాసాగర్ ఎడమ కాలువ పనులు నా నియోజకవర్గమైన పాయకరావుపేటలో నత్తనడకన సాగుతున్నాయి. అక్కడ కాలువ పనులకై పేద రైతుల నుంచి సేకరించిన భూమికి సంబంధించి చాలా మంది రైతులకు ఇంతవరకు పరిహారం చెల్లించలేదు. అక్కడ పనులు చేస్తున్న కాంట్రాక్టరు ఎవరో తెలియదు కానీ, పనులలో వేగం లేదు సరికదా నాణ్యత కూడా సరిగా లేదు. ఆ పనులను ఎప్పుడు కంప్లీట్ చేస్తారు, ఎపుడు నీరు ఎపుడు ఇస్తారు? మా ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం. పంట పొలాలకు నీరిచ్చి మా ప్రాంతాన్ని ఎపుడు సశ్యశ్యామలం చేస్తారో మంత్రిగారు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన విషయం మీద ప్రభుత్వం దృష్టి సారించి సరైన సమాధానం చెబుతుంది.

శ్రీ ఎన్.బాలూ నాయక్(దేవరకొండ) : అధ్యక్షా, మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అరవై సంవత్సరాలు దాటిన తర్వాత కూడా గిరిజనులకు సంబంధించిన సమస్యలు మాత్రం అలాగే ఉండిపోయాయి. ముఖ్యంగా మన రాష్ట్రంలోని అనేక గిరిజన తండాలకు ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేదు. విద్యుత్ సౌకర్యం లేని తండాలు ఎటువంటి అభివృద్ధి లేక అలాగే ఉండిపోయాయి. ముఖ్యంగా నా దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలంలోని మారుమూల తండాలైన దుబ్బ తండా, అదే విధంగా పి.ఏ.పల్లికి సంబంధించి పాయతండా, పావురాలగడ్డ, బురుజగట్టు లాంటి గిరిజన తండాలకు ఇప్పటివరకు విద్యుత్ సౌకర్యం లేదు. అదే విధంగా గిరిజన ప్రాంతాలలో విద్యుత్ సబ్‌స్టేషన్లు లేక రైతులు విద్యుత్ అందక అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని మీద్వారా కోరుతున్నాను. విద్యుత్ సౌకర్యం కల్పించడానికి అవసరమైన విద్యుత్ సబ్ స్టేషన్లను వెంటనే మంజూరుచేసి నిర్మాణం కూడా వేగవంతం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకొనడం జరిగింది. వారికి తగిన సమాచారం పంపిస్తాను.

శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (మేడ్చల్): అధ్యక్షా, అందరికి నమస్కారం. నా నియోజకవర్గం మేడ్చల్ హైదరాబాదు నగరానికి ఆనుకొని ఉంది. నా నియోజకవర్గంలో సుమారు వెయ్యి పరిశ్రమలున్నాయి. ఈ వెయ్యి పరిశ్రమలు కూడా మేజర్ రెవిన్యూను రాష్ట్రానికి అందిస్తున్నవే. మన దేశంలో, రాష్ట్రంలో పంటలకు

అవసరమైన విత్తనాలు నా నియోజకవర్గంలోని ఈ వెయ్యి పరిశ్రమలనుంచే వెళుతున్నాయి. ఆ పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ముఖ్యమైనది విద్యుత్ కోత. షెడ్యూలు నిర్ణయించి విద్యుత్ కోత విధిస్తే జనరేటర్లను నడిపించుకొని ఉత్పత్తిని సాధిస్తారు. కానీ ఆ పరిశ్రమలకు షెడ్యూలు లేకుండా విద్యుత్ కోత విధిస్తున్నారు. అక్కడ పరిశ్రమలలోని ప్లాంట్లలో టెంపరేచర్ వెయ్యి డిగ్రీల వరకు ఉంటుంది. కానీ అప్రకటిత విద్యుత్ కోత వలన టెంపరేచర్ 500 డిగ్రీలకు పడిపోతుంది. ఆ విధంగా టెంపరేచర్ వెనక్కి వస్తుంది. కొన్ని పరిశ్రమలలో టెంపరేచర్ విధంగా వెనక్కు నడవదు. మరలా ఉష్ణోగ్రత పెరగడానికి చాలా సమయం పడుతుంది, ఈలోపు మరలా కరెంట్ పోతుంది. మరలా టెంపరేచర్ వెనక్కు జరుగుతుంది. ప్రభుత్వానికి రెవిన్యూ అందిస్తున్న పరిశ్రమలకు షెడ్యూలు ప్రకారం విద్యుత్ కోత విధించాలని కోరుతున్నాను. అలా చేసినట్లయితే పరిశ్రమదారులు జనరేటర్లు నడుపుకుంటారు. జనరేటర్ల ద్వారా విద్యుదుత్పత్తికి పది రూపాయల వ్యయం అవుతుంది. ప్రభుత్వం విద్యుత్ కొరత వల్ల పక్కనున్న రాష్ట్రాలనుంచి యూనిట్‌కు ఆరు రూపాయల చొప్పున కొనుగోలు చేస్తుంది. ఆ విధంగా కొన్న విద్యుత్ మా ప్రాంతంలోని పరిశ్రమలకు సరఫరా చేసినచో ఆ ఖర్చును చెల్లించడానికి పరిశ్రమవర్గాలు సిద్ధంగా ఉన్నాయి. ఏ రేటుకు ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదో, ఆ మొత్తం చెల్లించడానికి పరిశ్రమలవారు సిద్ధంగా ఉన్నాయి. మా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీ లక్ష్మయ్యగారు సభలో ఉన్నారు. విద్యుత్‌ను షెడ్యూలు ప్రకారం ఇవ్వండి. ఇతర రాష్ట్రాలనుంచి విద్యుత్ కొనుగోలు చేస్తున్న రేటు ఎంత అవుతుందో, ఆ మొత్తాన్ని చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వానికి రెవిన్యూ అందిస్తున్న పరిశ్రమలు కావున కొంత కన్సెషన్ ఇచ్చినచో పరిశ్రమ వర్గాలు ఆ మొత్తాన్ని చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాయి కాబట్టి ఈ విషయంలో శ్రీ లక్ష్మయ్యగారు సానుకూలంగా స్పందించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా సరిపడినంత విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవసభ్యుల ప్రస్తావించిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించిన తదుపరి సమాధానం తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ డి.వి.బాలవర్ధనరావు(గన్నవరం) : అధ్యక్షా, 2008 ఫిబ్రవరి, మార్చి నెలల్లో కృష్ణా జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలవల్ల మినుము పంటను సాగుచేసిన రైతులు పూర్తిగా నష్టపోయారు. అప్పుడు ప్రభుత్వం రెండెన్నర ఎకరాల లోపు రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది. దరిమిలా రెండున్నర ఎకరాల నుంచి అయిదు ఎకరాల లోపు ఉన్న రైతులకు కూడా ఇన్‌పుట్ సబ్సిడ్ ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. దానిని బట్టి అక్కడున్న వ్యవసాయాధికారులు గ్రామాలలోని రైతుల నుంచి అడ్వాన్స్డ్ స్టాంప్డ్ రశీదులు తీసుకోవడం జరిగింది. ఆ విధంగా వచ్చిన లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు 19 కోట్ల రూపాయలు అవసరం ఉండగా కేవలం ఏడు కోట్ల రూపాయలను మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. ఇంకా ప్రభుత్వం నుంచి 11 కోట్ల రూపాయలు విడుదల కావలసి ఉంది. ఇప్పటికి దాదాపు సంవత్సరం పూర్తి అయినా ఆ నిధులు విడుదల కాలేదు. జిల్లాలోని కొన్ని మండలాలలో రైతులకు పరిహారాన్ని అందించడం జరిగింది. కొన్ని మండలాలలో ఒక్క రైతుకు కూడా ఒక్క రూపాయి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ అందలేదు. దీని వలన రైతులలో ఉన్న అపోహ ఏమంటే ఇప్పటికే అడ్వాన్స్డ్ వోచర్స్ తీసుకున్నారు కావున వచ్చిన డబ్బును అధికారులే తినేశారనే అనుమానాలు ఉన్నాయి. ఈ విపత్తు వచ్చిన తరువాత ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన కొంతమంది రైతులకు పరిహారం అందించి సంవత్సరం పూర్తయినా మిగిలినవారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇంతవరకు అందలేదు. ఈ విషయమై జిల్లా ప్రజలు ఆందోళనగా ఉన్నారు కనుక వెంటనే సబ్సిడీ మొత్తం విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్‌బాబు : గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ కె.ఎస్.రత్నం (చేవెళ్ల): అధ్యక్షా, ఇంతకు ముందు గౌరవ సభ్యులు లక్ష్మారెడ్డిగారు మాట్లాడుతూ మా లక్ష్మయ్య అన్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మనం అందరం ఒకరిని ఒకరు గౌరవించుకోవడం మేలు. దయచేసి కూర్చోండి.

శ్రీ బి.కె.పార్థసారథి (పెనుకొండ): అధ్యక్షా, శ్రీకృష్ణదేవరాయలు పట్టాభిషిక్తుడై 500 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో కర్ణాటక ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు వెచ్చించి ఘనంగా ఉత్సవాలను జరుపుతుంది. శ్రీకృష్ణదేవరాయల వారు పెనుగొండ ప్రాంతాన్ని వేసవి విడిదిగా చేసుకొని పరిపాలించారు. అదే విధంగా ఆంధ్ర దేశంలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. చెరువులు తవ్వించడం, దేవాలయాలు నిర్మించడంలాంటివి విరివిగా చేశారు. తెలుగు భాషను బాగా ఎలుగెత్తి చాటిన వ్యక్తి. దేశ భాషలందు తెలుసు లెస్స అని చెప్పిన మహా వ్యక్తి. వారికి మన ఆంధ్రప్రదేశ్‌కు విడదీయలేని సంబంధం ఉంది. పెనుగొండలో వారు నిర్మించిన పలు దేవాలయాలున్నాయి. మహా మంత్రి తిమ్మరుసు సమాధి కూడా పెనుగొండ ప్రాంతంలో ఉంది. ఆ మహానుభావుడి కీర్తిని చాటాల్సిన బాధ్యత మన రాష్ట్ర ప్రభుత్వం మీద కూడా ఉంది. రాజకీయాలకు అతీతంగా శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాలను మన రాష్ట్రంలో కూడా నిర్వహిస్తే బాగుంటుంది. ఇటీవల ముఖ్యమంత్రిగారు నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో కూడా మేం ఈ విషయమై అడిగినపుడు కమిటీ వేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కానీ ఇంతవరకు కమిటీ వేయలేదు. తొందరగా కమిటీని వేయాలని మీద్వారా ముఖ్యమంత్రిని మరొకసారి కోరుతున్నాను. ఈ విషయమై ప్రభుత్వం ప్రిస్టేజికి పోకుండా పెనుగొండలోనే ఆ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తే బాగుంటుందని నా కోరిక. ఈ విషయమై ముఖ్యమంత్రిగారు వెంటనే చర్యలు తీసుకోవాలని మరోసారి కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకవెళతాను.

ఉ.11.20

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, ప్రజాస్వామ్యాన్నిగాని, ప్రజాస్వామ్య విలువలనుగాని కాపాడటానికి, మనం ఈ శాసనసభ ద్వారా శాసనాలు చేస్తే, ఈ శాసనాలను అమలు చేయడానికి, అంటే మొత్తం సిస్టం నడవటానికి, లెజిస్లేచర్, జుడీషియరీ, ఎగ్జిగ్యూటివ్ అండ్ నాలుగవది మీడియా, అంటే Fourth Estate is Media. గత రెండు రోజుల నుండి మనందరం చూస్తున్నాం అధ్యక్షా.. ఏ మీడియాలో చూసినా.. ఒక ఆమంచి గురించి కథలు కథలుగా వస్తున్నాయి. మనం ఇక్కడ చేసిన శాసనాలు అమలు చేయాల్సిన, మన కుటుంబ సభ్యులే.. మనం, మన కుటుంబ సభ్యులే మాకీ శాసనాలు చెల్లవ్ .. మమ్ములను గవర్నర్, హోంమంత్రి కూడా ఎవరూ.. ఏమి చేయలేరు..

MR.SPEAKER: No allegation please. You cannot misuse the Zero Hour.

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి : నా మీద 12వ ఏటనే హత్యానేరం కేసులున్నాయ్.. 80 కేసులు నా మీద ఉన్నాయ్.. నన్నేవరు ఏమి చేయలేరని మాట్లాడుతుంటే.. ఈ శాసనసభ జరుగుతున్న సమయంలో .. (ఈ సందర్భంలో మైక్ కట్ అయ్యింది)

Mr.SPEAKER: Don't misuse the zero hour, leave it there.. పిటీషన్స్.. కిషన్ రెడ్డిగారూ..

(Sri A.Revant Reddy continued to speak without mike)

( Addressing Sri Revant Reddy) You cannot make allegations in Zero hour. See, we should try to respect each other. Come in some other form. Give a notice. Beyond the debate, you can debate.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డిగారికి అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

## అర్జీల సమర్పణ

శ్రీ జి.కిషన్‌రెడ్డి : అధ్యక్షా, మా నియోజక వర్గంలోని బాపునగర్‌లో ప్రభుత్వ పాఠశాల కోసం 9,468 గజాల స్థలాన్ని అలాట్‌మెంట్ చేయడం జరిగింది. ఆ స్థలం సర్వశిక్షా అభియాన్‌కి కేటాయించిన తరువాత, ప్రభుత్వం ఆ స్థలానికి ఒక్క కోటి ముప్పై లక్షల రూపాయలు ఉర్దు మీడియం స్కూలు కోసం ఇచ్చిన తరువాత, పిల్లర్స్ కూడా లేపిన తరువాత, ప్రభుత్వం ఆ స్థలాన్ని వాపస్ తీసుకొని, తిరిగి ల్యాండ్‌లార్డ్‌కి ఇవ్వడం జరిగింది. నేను హైకోర్టు నుంచి స్టే తీసుకొచ్చిన తరువాత కూడా, ఆ బిల్డింగ్‌ను బుల్డేజర్‌తో కూలగొట్టారు. ఇదొకటి హోంగార్డ్స్ సంబంధించి మరొక విషయం, ఈ రెండు విషయాల పైన కూడా నేను పిటీషన్స్ కమిటీకి తమరి ద్వారా పిటీషన్‌ను పంపిస్తున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ జి.కిషన్ రెడ్డిగారు తమ పిటీషన్‌ను గౌరవ సభాపతిగారికి అందజేశారు)

(ఈ సందర్భంలో కూడా ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డిగారికి అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

శ్రీ ఎం. శ్రీధర్ కృష్ణారెడ్డి : అధ్యక్షా, నెల్లూరు జిల్లా అఖిలపక్షం రైతు సంఘం తరుపున పిటీషన్ ఇస్తున్నాను. ఇది నెల్లూరు జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలలోని ధాన్యాన్ని ఈ సంవత్సరం మంచు కారణంగా మచ్చు వచ్చిందని చెప్పి, ఎఫ్‌సీఐ వాళ్లు తీసుకోవడం లేదు. దీనిని పీడీఎస్‌కి ఇస్తామని చెప్పినా కూడా ఎఫ్‌సీఐ వాళ్లు ప్రొక్యూర్ చేయడం లేదు.

(ఈ సందర్భంలో కూడా ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డిగారికి అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

MR.SPEAKER: Give a notice under some rule and have a discussion. You cannot make allegations in zero hour.

శ్రీ ఎం. శ్రీధర్ కృష్ణారెడ్డి ః 3 పెర్సెంట్‌కి లోబడే ఉంది. ఇది ఎఫ్‌సీఐ ద్వారా తీసుకునేలా చూడాలని నేను ఈ పిటీషన్‌ని తమరి ద్వారా పిటీషన్స్ కమిటీకి పంపిస్తున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎం.శ్రీధర్ కృష్ణారెడ్డి గారు తమ పిటీషన్‌ను గౌరవ సభాపతిగారికి అందజేశారు)

(ఈ సందర్భంలో కూడా ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డిగారికి అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

## ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీమతి వి. శోభానాగిరెడ్డి ః అధ్యక్షా, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి గురించి తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొనిరావాలనుకుంటున్నాను. ఆళ్లగడ్డ నియోజకవర్గం హైవేలో ఉండటం వల్ల ఎప్పుడూ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. యాక్సిడెంట్స్ జరిగి ప్రతిసారి వారికి సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం వల్ల అనేక మంది చనిపోతున్నారు.

## సభా కార్యక్రమము
## జీరో అవర్ కొనసాగింపు గురించి

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు వారి స్థానాలను విడచి ముందుకు రాసాగారు)

(అంతరాయం)

శ్రీమతి వి. శోభానాగిరెడ్డి ః కాబట్టి...

MR.SPEAKER: ( Addressing Leaders of the Main Opposition Party) Please go and take your seat, you cannot violate the rules. It is not correct. Please sit down. On paper, anything can be written.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్షానికి చెందిన గౌరవ సభ్యులు గౌరవ సభాపతిగారి పోడియం వద్దకు దూసుకొని రాసాగారు)

MR.SPEAKER: Tea break for 15 minutes.

(At 11-25 a.m. the House adjourned for 15 minutes for tea.)

మ.12.10

(విరామానంతరం సభ తిరిగి 12.10 కి సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: The Papers included in the Agenda are deemed to have been laid. Minister for Higher Education.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

9th Annual Report of the Northern Power Distribution Company of A.P Ltd., for 2008-09:

"A copy of the 9th Annual Report of the Northern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2008-2009, as required under Sections 617, 619-A land 619-B of the Companies Act, 1956."

## ప్రభుత్వ బిల్లు

## 2010, జాతీయ న్యాయ శాస్త్ర అధ్యయన, పరిశోధనల అకాడమీ విశ్వవిద్యాలయము (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SRI MOPIDEVI VENKATA RAMANA RAO (MINISTER FOR LAW): Sir, I beg to move:

"That leave be granted to introduce the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2010.'

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2010.'

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## ప్రకటన

## డిమాండ్లకు సంబంధించిన కట్‌మోషన్ల స్వీకరణ గురించి

Re: Receiving of Cut-Motions for Demands For Grants.

MR. SPEAKER: I am to announce to the House that Cut-Motions for the Demands For Grants for the Budget 2010-2011 will be received upto 5.00 PM on 26th February, 20010. Now, Revanth Reddy garu.

## జీరో అవర్(కొనసాగింపు)

## చీరాల నియోజక వర్గంలో జరిగిన ఇసుక అక్రమ రవాణా గురించి

(Interruptions)

MR. SPEAKER: See once you make an allegation you will have to sign and send it to me whether it is correct or not. I will see the paper you are submitting is correct or not. Yes.

SRI A.REVANTH REDDY: Sure sir. అధ్యక్షా, మనం ఇక్కడ శాసనాలు చేస్తే వాటిని అమలు చేయడానికి, శాసనాలు అమలు జరుగుతున్నాయా లేదా అన్నది పరిశీలించడానికే ఇక్కడ ఉన్నాము. చీరాల నియోజక వర్గానికి చాలా ప్రాధాన్యత ఉన్నది. మన ప్రస్తుత ముఖ్యమంత్రిగారు గతంలో ప్రాతినిధ్యం వహించిన నియోజక వర్గంలో ............

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER: One minute. He is quoting a vigilance report and that is the reason why I asked him to sign and send it to me.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు గతంలో ప్రాతినిధ్యం వహించిన నియోజక వర్గానికి సంబంధించిన అక్రమాలు వెలుగులోకి వచ్చాయి కనుక వీటి మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన బాధ్యత వున్నది. ఒకవేళ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే మీ ద్వారా సభ దృష్టికి తీసుకొచ్చి చర్యలు తీసుకునేటట్లుగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావలసిన బాధ్యత మా మీద వున్నది. మేము వేగ్ అలిగేషన్స్ చేయడం లేదు, స్పెసిఫిక్ అలిగేషన్స్ మాత్రమే చేస్తున్నాము. ప్రభుత్వానికి సంబంధించిన విచారణ సంస్థలు ఇచ్చిన రిపోర్టు ద్వారానే ప్రభుత్వాన్ని మీ ద్వారా మేం అడుగుతున్నాము. కాబట్టి దయచేసి సభ్యులు సహకరించాలి. హౌస్‌లో మనమందరం వున్నది ప్రజాధనాన్ని రక్షించి, అదే ధనాన్ని ప్రజలకు తిరిగి ఉపయోగించే విధంగా మనం ప్రయత్నం చేయాలి.

(Interruptions from Treasury Benches)

MR. SPEAKER: Please sit down. Please sit down. Please conclude. Please conclude.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః కాబట్టి, దయచేసి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి Amanchi Srinivasulu alias Swamulu, R/o. Vetapalem is responsible for illegal quarry of sand situated at Sy.No.67 of Motupally Village, Survey No.462/IB.................

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: You send a signed copy and then I will send it to the Government. You send it.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః తప్పనిసరిగా పంపిస్తాను సార్. దీంట్లో ఒక లక్షా ఇరవై ఆరు వేల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమ రవాణా జరిగింది. ఈ అక్రమ రవాణా మీద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు ఎంక్వైరీ చేసి Lr.No.67/Vigilance & Enforcement/C/2009-2 dt.21.07.2009. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టర్ గారు ఇసుక అక్రమాలు జరిగాయని రూ.5 కోట్ల 2 లక్షలను వసూలు చేయమని రాయడం జరిగింది.

MR. SPEAKER: I wanted you to send a signed copy. Please take your seat. Minister garu.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANAGUTTA): Mr. Speaker, Sir, I have to make a small request to you.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః దీని మీద ఇప్పటి వరకు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని కోరుతున్నాను. (ఈ సందర్భంలో మైక్ కట్ అయింది)

(ఈ సందర్భంలో రేవంత్‌రెడ్డి గార్కి మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా టి.డిపి సభ్యులు అంతరాయం కలిగించారు)

MR.SPEAKER: Please take your seats. Please take your seats. I wanted you to send a signed copy to me. It is not proper. I have given enough opportunity because you said that it is a vigilance report. I asked you to send it to me. It is important subject. You told enough. Please take your seat.

(Interruptions)

That is enough. Please take your seat. You are disturbing the House.

(Interruptions)

He has made his point. The Minister has noted it down and he will give reply.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, గౌరవ సభ్యులు రేవంత్ రెడ్డి గారు చెప్పిన విషయాలన్నీ నోట్ చేసుకున్నాము. దీనికి సంబంధించి వారికి జవాబు కూడా పంపించడం జరుగుతుంది.

(At this juncture almost all the Hon'ble Members belonging to the Telugu Desam Party entered the Well of the House, approached the Podium of the Hon'ble Speaker and began arguing.)

MR.SPEAKERః Please hear me. మీకు రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఏమీ వద్దు. హౌస్ మీ ఇష్టం వచ్చినట్లు నడుపుకోవాలంటే ఎలాగండి. It is not proper. I have given an opportunity because you said it is a Vigilance report. You cannot go on like this. You are disturbing the House. Please take your seats. Please take your seats. Next Akbaruddin Owaisi Garu.

## సభా కార్యక్రమము
## ముస్లిం మైనారిటీలకు ప్రతిపాదించిన 4 % రిజర్వేషన్లపై లఘుచర్చ సందర్భంలో అడ్వకేటు జనరల్ హాజరు గురించి

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, I have given a letter requesting for calling the Advocate-General to be present in this House because we would be having Short Discussion on 4% reservation for Muslim Minorities. It would be a very healthy and fruitful discussion where the Advocate-General will also, give reply to the

clarifications sought by the Hon'ble Members. I request you to please issue order to the Advocate-General and through you I would request all the political parties – major opposition party, CPI and CPM to request the Government to call for the Advocate-General when we will be going to take up the Short Discussion on 4% reservation to the Muslim Minorities.

MR. SPEAKER: The Government has agreed to do and I will get it to the notice of the Government.

SRI GALI MUDDUKRISHNAMA NAIDU: Sir, you have got that right. You summon him.

MR. SPEAKER: I will ask for the opinion of the Government. I will get it to the notice of the Government and we will see what should be done.

మ.12.20

One minute. See Akbaruddin Owaisi garu, I will ask the opinion of the Government, and then I will get back to you. Once discussion is going to be taken, I will get it to the notice of the Government, then we will see what can be done. O.K.

SRI AKBARUDDIN OWAISI: O.K. sir.

మిస్టర్ స్పీకర్: బడ్జెట్ ప్రజెంటేషన్, చంద్రశేఖరరెడ్డి గారు,

## సభా కార్యక్రమము

## ఇసుక అక్రమ రవాణాపై జీరో అవర్ ప్రస్తావన కొనసాగింపు గురించి

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

(ప్రతిపక్షపార్టీ అయినటువంటి తెలుగు దేశం పార్టీ సభ్యులైన సర్వశ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, మోత్కుపల్లి నర్సింహులు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు చీరాల ఎమ్మెల్యే శ్రీ ఆమంచి కృష్ణమోహన్‌పై వచ్చిన ఆరోపణల అంశంపైన మాట్లాడేందుకు అనుమతించాలని కోరుతూ స్పీకర్ పోడియమ్ వద్దకు వచ్చి నిలబడి నినాదాలు చేశారు).

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి వెనక్కువెళ్లండి. I will adjourn the House for a day. I am going to adjourn the House for the day, if you go on disturbing the House like this. Don't blame me. You are doing a wrong practice. What you are doing is not correct. మీరు చేస్తున్నది పొరపాటు. మీరు అవలంభించే పద్ధతి పొరపాటు. మీరు చేస్తున్నది ఏమిటంటే, సభ సజావుగా జరుగనీయకుండా, అంతరాయం కల్గిస్తున్నారు. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి. Don't make habit to coming here. No. Please sit-down. This is not correct. మీరు చేస్తున్న విధానం రూల్స్‌కు విరుద్ధంగా వుంది. I have given an opportunity to raise it, because it is a Vigilance Report.

(Interruptions)

MR.SPEAKER: Once again I am telling you, I am going to adjourn the House for the Day. Whole Members are responsible for this. You cannot go on disturbing the House like this. Yes, Julakanti Ranga Reddy garu,

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ............

(Interruptions)

MR.SPEAKER: If you do not go back, I will be adjourning the House. మీ మెంబర్స్‌కు రూల్స్ గురించి తెలియజెప్పండి. మాకు రూల్స్ వద్దు, సభ సజావుగా జరుగనీయకుండా ఈ విధంగానే అంతరాయం కల్గిస్తామంటే, అది మంచి పద్ధతి కాదు. It is not proper. I have given you an opportunity to raise it, that's enough. That is over. You can not do anything more than that.

(Interruptions)

MR.SPEAKER: Once again, I am telling you, I am going to adjourn the House. I can't help it. If you are going to disturb the House like this, I am going to adjourn the House for the day.

One more appeal I am making, if you are going to disturb the House like this, we have got no option. ఈ విధంగా సభను పదే, పదే డిస్టర్బ్ చేస్తూ, ప్రజా సమస్యలపైన, బడ్జెట్ పైన డిస్కషన్ చేయనీయకుండా సభను అడ్డుకోవడమనేది చాలా శోచనీయం.

**The House is adjourned to meet again at 09.00 A.M. tomorrow morning.**

**(Then the House adjourned at 12.23 P.M. on 24.02.2010 to meet again at 9.00 A.M. on 25.02.2010).**

* * *